జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | బుధవారం 22 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 290 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

## రేవంత్ రాహువు..
# కేసీఆర్ కేతువు



- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- నువ్వు చావాలంటే నువ్వు చావాలంటూ ఒకరికొకరు పైకి తిట్టుకుంటూ ఇద్దరూ కలిసి తెలంగాణ ప్రజలను చంపుకుతింటున్నారు.
- కాళేశ్వరం సహా కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతిని కప్పిపుచ్చేందుకు రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నాలు
- జీవన్ రెడ్డి విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద విధానాలను పాటిస్తోంది
- జీవన్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవడం ఇష్టం లేక అలిగి ఢిల్లీ పోయారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

**హైదరాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహువు అయితే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేతువు అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. నువ్వు చావాలంటే నువ్వు చావాలంటూ ఒకరికొకరు పైకి తిట్టుకుంటూ ఇద్దరూ కలిసి తెలంగాణ ప్రజలను చంపుకుతింటున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం సహా కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతిని కప్పిపుచ్చేందుకు రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. కరీంనగర్‌లోని రేకుర్తి చెరువు సుందరీకరణ పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్

- మిగతా3లో



## ప్రధాని మోదీ ఒక 'ఉగ్రవాది'

- 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం సమాఖ్య స్ఫూర్తికి దక్కిన విజయం
- తమిళనాడు ఎన్నికల ప్రచారంలో మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు
- "అన్నాదురై ఫొటో పెట్టుకునే ఏఐఏడీఎంకే వారు మోదీతో ఎలా కలుస్తారు?

# నేరుగా చేపట్టే నియామకాల్లో 95 శాతం స్థానికులకే

- గెజిట్ నోటిఫికేషన్ జారీ
- ప్రభుత్వ ఉద్యోగుల స్థానికతపై మార్పులు
- 26 జిల్లాలు, 6 జోన్‌లు, 2 మల్టీజోన్‌లతో కొత్త కేడర్ వ్యవస్థ
- నేరుగా చేపట్టే నియామకాల్లో 95 శాతం స్థానికులకు ప్రాధాన్యం
- అమల్లోకి లోకల్ కేడర్ వ్యవస్థ



**అమరావతి**

ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాల స్థానికత విధానంలో కీలక మార్పులు జరిగాయి. 26 జిల్లాలు, 6 జోన్‌లు, 2 మల్టీజోన్‌లతో కొత్త కేడర్ వ్యవస్థను ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. ఇకపై నేరుగా చేపట్టే నియామకాల్లో 95 శాతం స్థానికులకు ప్రాధాన్యం కల్పిస్తూ అవకాశాల పంపిణీకి కొత్త దిశను నిర్దేశించింది. జిల్లా నుంచి మల్టీజోన్ స్థాయి వరకు స్పష్టమైన విభజనతో నియామకాలు, బదిలీల్లో పారదర్శకతకు బాటలు పరిచింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, బదిలీలకు సంబంధించి ఇప్పటి వరకు అమల్లో ఉన్న జోన్‌ల విధానాన్ని

- మిగతా3లో



## మేము రామమందిరం నిర్మిస్తే, మమత సన్నిహితుడు బాబ్రీ మసీద్ కడుతున్నారు

- ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ప్రతిభ ఆధారంగా యువతకు ప్రతి సంవత్సరం లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని
- బంగాల్‌లో అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని వెల్లడి
- "ఒకప్పుడు కుల్టీ దేశంలో ఇనుప ఖనిజ ఉత్పత్తికి కేంద్రంగా ఉండేది
- కానీ మమతా బెనర్జీ ప్రభుత్వం దానిని మోకరిల్లేలా చేసింది.
- అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తాం

# ధనిక రాష్ట్రం..
# పేద ప్రజలు



## జనాభాలో 67% మంది పేదరికంలోనే మగ్గుతున్నారు



- తలసరి ఆదాయం, జీడీపీ పెరుగుదల పరంగా అగ్రస్థానంలో తెలంగాణ రాష్ట్రం
- ప్రపంచ స్థాయి టెక్ హబ్‌గా, పరిశ్రమల నగరంగా హైదరాబాద్
- రాష్ట్రంలోని సంపద కొంత మంది కులాల, కుటుంబాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉందని తెలుస్తోంది.



## ఇరాన్ వార్ ఎఫెక్ట్..
## భారత్‌లో తగ్గిన ఎరువుల ఉత్పత్తి

- నేచురల్ గ్యాస్ ద్వారా ఎక్కువగా యూరియాను ఉత్పత్తి చేస్తారు
- భారతీయ ఎరువుల రంగంలో యూరియా చాలా ప్రాధానమైంది

## తమిళనాడు, బంగాల్‌లో ఎన్నికల ప్రచారానికి తెర

- పోలింగ్‌కు ఈసీ ఏర్పాట్లు
- ఏప్రిల్ 23న ఉదయం 7 గంటలకు ప్రారంభంకానున్న పోలింగ్
- మే 4న జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ
- తమిళనాడులో ఓటు హక్కు వినియోగించుకోనున్న 5.67 కోట్ల మంది ప్రజలు



## సింగపూర్ పర్యటనలో
# ఏపీ మంత్రులు

- అతిపెద్ద లైఫ్‌స్టైల్ సెంటర్ టాంపైన్స్ హబ్ సందర్శన
- సింగపూర్ పర్యటనలో ఏపీ మంత్రుల బృందం పర్యటన
- ఆ దేశ మంత్రి గన్ సియో హువాంగ్‌తో భేటీ
- అనంతరం అతిపెద్ద లైఫ్‌స్టైల్ సెంటర్ టాంపైన్స్ హబ్ సందర్శన



**అమరావతి**

సింగపూర్ పర్యటనలో భాగంగా మంత్రుల బృందం ఆ దేశ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి గన్ సియో హువాంగ్‌తో భేటీ అయింది. రెండు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న స్నేహ, ఆర్థిక భాగస్వామ్యంతోపాటు పలు రంగాల్లో సహకారంపైనా చర్చించారు. అనంతరం సింగపూర్‌లో అతిపెద్ద లైఫ్‌స్టైల్ సెంటర్ టాంపైన్స్ హబ్‌ను మంత్రుల బృందం సందర్శించింది. ఆ దేశ సామాజిక నిర్మాణం, ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలపై అక్కడి అధికారులు రాష్ట్ర బృందానికి ప్రజెంటేషన్ ఇచ్చారు. 7 రోజుల పర్యటన కోసం సింగపూర్ చేరుకున్న మంత్రులు మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, బీసీ

- మిగతా3లో



## మరోసారి ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

- ముందస్తు ప్రకటించినట్లు ఏప్రిల్ 22తో ఇరాన్‌పై అమెరికా కాల్పుల విమరణ ఒప్పందం ముగియనుంది
- పశ్చిమాసియా యుద్ధ చర్చల్లో అమెరికా స్థానం బలంగా ఉంది
- ప్రస్తుతం కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందం పొడిగించే అవకాశం లేదు.

# ప్రధాని మోదీ ఒక 'ఉగ్రవాది'

ప్రధాని నరేంద్ర మోదీని ఉగ్రవాదిగా అభివర్ణిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. అయితే దీనిపై వెంటనే స్పందించిన ఆయన, తాను ఆ ఉద్దేశంతో అనలేదని, ప్రధాని మోదీ ప్రజలను, రాజకీయ పార్టీలను భయభ్రాంతులకు (టెర్రరైజింగ్) గురిచేస్తున్నారనే అర్థంలో అన్నానని వివరణ ఇచ్చారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీతో ఏఐఏడీఎంకే పొత్తుపెట్టుకోవడాన్ని ప్రశ్నిస్తూ ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "అన్నాదురై ఫొటో పెట్టుకునే ఏఐఏడీఎంకే వారు మోదీతో ఎలా కలుస్తారు? ఆయన ఒక ఉగ్రవాది. ఆయన పార్టీకి సమానత్వం, న్యాయంపై నమ్మకం లేదు. అలాంటివారితో వీరు చేతులు కలపడం అంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమే. అన్నాదురై, కామరాజ్?, పెరియార్?, కలైంజ్ఞర్ (కరుణానిధి), బాబాసాహెబ్ అంబేడ్కర్? ఆశయాలను నీరుగార్చడమే. కాంగ్రెస్–డీఎంకే కూటమి సంక్షేమం, సమగ్ర వృద్ధి, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలను అందిస్తూనే ఉంటుంది" అని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఓడించడం ద్వారా కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు భ్రూణహత్యకు పాల్పడ్డాయని ప్రధాని మోదీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ఆరోపించిన నేపథ్యంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అయితే దీనిపై రాజకీయ దుమారం చెలరేగడంతో ఖర్గే వివరణ ఇచ్చారు. "లేదు, లేదు. ఆయన (ప్రధాని మోదీ) ప్రజలను, రాజకీయ పార్టీలను భయభ్రాంతులకు గురిచేస్తుంటారు. నేను ఆయనను ఉగ్రవాది అని ఎప్పుడూ అనలేదు. నేను చెప్పదలుచుకున్నది ఏమిటంటే, మోదీ ఎప్పుడూ బెదిరిస్తూ ఉంటారు. ఈడీ, సీబీఐ వంటి సంస్థలు ఆయన చేతుల్లో ఉన్నాయి. ఇప్పుడు నియోజక వర్గాల పునర్విభజనను కూడా ఆయన తన చేతుల్లోకి తీసుకోవాలని అనుకుంటున్నారు. అందుకే ఆయన అందరినీ భయపెడుతున్నారని నేను అన్నాను. అంతేకానీ నేను ఆయనను ఉగ్రవాది అని అనలేదు."

**బీజేపీ ఫైర్**

ఖర్గే వివరణ ఇచ్చినప్పటికీ బీజేపీ మాత్రం ఆయనపై విమర్శలు ఆపలేదు. పైగా కాంగ్రెస్ పార్టీని 'అర్బన్ నక్సల్ పార్టీ' అని విమర్శించింది. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ రిమోట్ కంట్రోల్ దేశ వ్యతిరేక శక్తుల చేతుల్లో ఉందని ఆరోపించింది. కేంద్ర మంత్రి పీయూశ్? గోయెల్ సైతం ఖర్గే వ్యాఖ్యలను ఖండించారు. ప్రధాన మంత్రి మోదీని అవమానించినందుకు గాను కాంగ్రెస్? ఆయనకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**బీజేపీ ప్రమాదకరమైన ఆట ఆడుతోంది!**

మరోవైపు మహిళా రిజర్వేషన్లను నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్?)తో ముడిపెట్టడం ద్వారా బీజేపీ ఒక ప్రమాదకరమైన ఆట ఆడుతోందని కాంగ్రెస్? అధ్యక్షుడు



మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడాన్ని ఆయన స్వాగతించారు. మంగళవారం తమిళనాడులోని వేళచ్చేరిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ, రాజ్యాంగ సవరణ బిల్లు–2026పై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించడానికి కేంద్రం నిరాకరించిందని ఆయన ఆరోపించారు. "2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజక వర్గాల పునర్విభజనతో, మహిళా రిజర్వేషన్లను ముడిపెట్టి మోదీ సర్కార్ ప్రమాదకరమైన ఆట ఆడింది. జనాభాను విజయవంతంగా నియంత్రించిన తమిళనాడు వంటి రాష్ట్రాలను శిక్షించడమే లక్షంగా ఈ చేసింది. అందుకే ప్రతిపక్షాలు అన్నీ ఏకతాటిపైకి వచ్చాయి. ఢిల్లీలో కాంగ్రెస్? ముందుండి నడిపించగా, డీఎంకే, టీఎంసీ, ఎస్?పీ వంటి పార్టీలు భుజం భుజం కలిపి ఈ బిల్లును ఓడించాయి."

**స్టాలిన్‌దే ఆ ఘనత!**

'ఈ బిల్లుకు వ్యతిరేకంగా మొదట గళమెత్తింది తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్. ఎందుకంటే ఇది ప్రజలకు, దక్షిణాది రాష్ట్రాలకు వ్యతిరేకమైనది అంటూ ఆయన బిల్లు ప్రతులను చింపి తగలబెట్టారు. చివరకి లోక్?సభలో ఆ బిల్లు వీగిపోయింది. ఇది దేశంలోని ప్రతి పౌరుడి విజయం. సమాఖ్య స్ఫూర్తికి, న్యాయానికి దక్కిన విజయం. పంచాయతీలు, స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్. కనుక అది కాంగ్రెస్ విజయమే తప్ప ప్రధాని మోదీది కాదు' అని మల్లికార్జున ఖర్గే అన్నారు.

**మోదీ మోసం చేశారు!**

నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియను దేశాన్ని వంచించడంగా ఖర్గే అభివర్ణించారు. "2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లును మనం ఏకగ్రీవంగా ఆమోదించాం. మరి ప్రధాని మోదీ దానిని ఎందుకు అమలు చేయలేదు? 30 నెలలపాటు దానిని ఆయన కోల్డ్ స్టోరేజీలో పెట్టారు. వాస్తవానికి మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని నేను ప్రధాని మోదీకి, రిజిజుకు 3సార్లు లేఖలు రాశాను. చివరకు దీనిపై చర్చలకు అఖిలపక్ష సమావేశం కోరితే, దానికి బదులుగా విడివిడిగా పిలిచారు. ఇది దేశాన్ని మోసం చేయడమే" అని ఖర్గే విమర్శించారు. మోదీ సర్కార్? ప్రవేశపెట్టిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. దీనితో అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీ లభించక బిల్లు వీగిపోయింది. ఈ నేపథ్యంలో సదరు బిల్లుకు అనుబంధంగా ఉన్న డీలిమిటేషన్? బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లుతో ముందుకు వెళ్లకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. వాస్తవానికి లోక్?సభ స్థానాల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడంతోపాటు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యాంగా ఎన్?డీఏ సర్కార్ ఈ బిల్లును ప్రతిపాదించింది. అయితే దీని అమలును 2011 జనాభా లెక్కల ఆధారంగా జరిగిన పునర్విభజనతో ముడిపెట్టారు.

**ఏఐఏడీఎంకే బానిసగా మారింది!**

మరోవైపు ఖర్గే ఏఐఏడీఎంకేపై కూడా విమర్శలు గుప్పించారు. ఆ పార్టీ బీజేపీకి సైలెంట్ భాగస్వామిగా మారిందన్నారు. "మీకు బీజేపీ ముందు తలవంచని నాయకుడు కావాలి. మీకు అండగా నిలబడి పోరాడే ఎంకే స్టాలిన్ వంటి వారు కావాలి. కానీ ఈ రోజు ఏఐఏడీఎంకే తన అస్తిత్వాన్ని కోల్పోయి, మోదీకి బానిసగా మారింది. కనుక తమిళనాడు ప్రయోజనాలను ఆ పార్టీ కాపాడలేదు" అని ఖర్గే విమర్శించారు. తమిళనాడుకు అందాల్సిన నిధులు, పన్నుల వాటాను కూడా మోదీ సర్కార్ నిలిపివేస్తోందని ఖర్గే ఆరోపించారు. వేళచ్చేరి కాంగ్రెస్ అభ్యర్థి జెఎంహెచ్? ఆసన్ మౌలానా తరఫున ప్రచారం చేస్తూ, ఆయన కేంద్రంపై విమర్శలు గుప్పించారు.

**ప్రభుత్వం నిద్రపోయింది!**

మరోవైపు శాసనసభల్లో మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గతంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాని మోదీకి లేఖలు రాశారని కాంగ్రెస్ గుర్తుచేసింది. అయితే మోదీ సర్కార్ మాత్రం ఈ డిమాండ్?పై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని, ఇప్పుడు దానిని నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టి ఆలస్యం చేస్తోందని విమర్శించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యునికేషన్స్?) జైరాం రమేశ్ ట్విట్టర్ వేదికగా ఈ విషయాలను వెల్లడించారు. అప్పట్లో సోనియా గాంధీ, ప్రధాని మోదీకి రాసిన లేఖను కూడా ఆయన పోస్టు చేశారు. కాగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం డీఎంకేతో, కాంగ్రెస్ పొత్తు పెట్టుకొని, 28 స్థానాల్లో పోటీ చేస్తోంది. సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్‌ను మరోసారి అధికారంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. కాగా ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్‌డీఏ దానిని సవాల్ చేస్తోంది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలని ప్రయత్నిస్తోంది. తమిళనాడులో పోలింగ్ ఏప్రిల్ 23న జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## మేము రామమందిరం నిర్మిస్తే, మమత సన్నిహితుడు బాబ్రీ మసీద్ కడుతున్నారు

బంగాల్‌లో తొలి విడత ఎన్నికలు సమీపించిన వేళ అధికార టీఎంసీపై విరుచుకుపడ్డారు కేంద్ర హోం మంత్రి అమిత్ షా. తాము రామమందిరం నిర్మిస్తే, మమతా బెనర్జీ సన్నిహితుడు బాబ్రీ మసీద్? నిర్మిస్తున్నాడని దుయ్యబట్టారు. బంగాల్? భారత్?లోనే అంతర్భాగమని, బాబ్రీ మసీద్?ను ఎవరు నిర్మిస్తున్నా అంగీకరించేది లేదని తేల్చి చెప్పారు. రాష్ట్రాన్ని చొరబాటుదారుల రహితంగా మార్చేందుకు బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ప్రజలకు లభించిన ఒక అవకాశమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ప్రతిభ ఆధారంగా యువతకు ప్రతి సంవత్సరం లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సల్‌బోని, పశ్చిమ బర్ధమాన్‌లోని కుల్టీలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న అమిత్? షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ఒకప్పుడు కుల్టీ దేశంలో ఇనుప ఖనిజ ఉత్పత్తికి కేంద్రంగా ఉండేది. కానీ మమతా బెనర్జీ ప్రభుత్వం దానిని మోకరిల్లేలా చేసింది. మేము ఈ ఇనుప నగరాన్ని దాని పూర్వ వైభవానికి తీసుకువస్తాము. అక్రమ మైనింగ్‌ను అరికడతాం. ఈ ప్రాంతంలో కాలుష్యాన్ని సృష్టించే స్పాంజ్ ఐరన్ ఉత్పత్తిపై సమర్థవంతమైన నిషేధాలు విధిస్తాం. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాము. అర్హులైన అభ్యర్థుల నుంచి ఉద్యోగాలను దొంగిలించి, అనర్హులకు అమ్ముతున్నారు. మమ్మల్ని అధికారంలోకి తీసుకువస్తే బంగాల్‌లో ప్రతి సంవత్సరం లక్ష మంది యువతకు మెరిట్ ఆధారిత ఉపాధి కల్పిస్తామని బీజేపీ హామీ ఇస్తోంది."

**అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తాం : అమిత్ షా**

బంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. కుల్టీలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అమిత్ షా, ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే ఖజజని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తద్వారా బంగాల్‌లోని పౌరులందరికీ సమానమైన చట్టపరమైన రక్షణలు, హక్కులు లభిస్తాయన్నారు. నాలుగు పెళ్లిళ్లపై బీజేపీ ప్రభుత్వం నిషేధం విధిస్తుందన్నారు. టీఎంసీ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కొన్ని వర్గాలను సంతృప్తి పరుస్తోందని విమర్శించారు. బీజేపీ మాత్రం అందరికీ న్యాయం అనే సూత్రంతో ముందుకెళ్తున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. "ఇక్కడ (బంగాల్) బీజేపీ సర్కార్‌ను ఏర్పాటు చేయండి. మేము యునిఫాం సివిల్ కోడ్ యూసీసీని తీసుకొస్తామని చెప్పడానికి ఈరోజు నేను ఇక్కడికి వచ్చాను. ఇక్కడ చాలా మంది యువకులు ఉన్నారు. కొందరు నాలుగు పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. కొందరు ఒక పెళ్లి మాత్రమే చేసుకుంటున్నారు. ఇది సరైనదేనా? సోదరీమణులరా చెప్పండి. ఎవరైనా నాలుగు పెళ్లిళ్లు చేసుకోవాలా? ఇక్కడ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయండి. అప్పుడు బంగాల్‌లో ఎవరూ నాలుగు పెళ్లిళ్లు చేసుకోలేరు. ఎవరు చేస్తున్నారో మీకు తెలుసు కదా? నాలుగు పెళ్లిళ్లపై బీజేపీ ప్రభుత్వం నిషేధం విధిస్తుంది."

**'భవిష్యత్తులో మేనల్లుడిని సీఎం చేయడమే దీదీ ఏకైక లక్ష్యం'**

మమతా బెనర్జీ జీవితంలో ఏకైక లక్ష్యం తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీని భవిష్యత్తులో బంగాల్ ముఖ్యమంత్రిని చేయడమేనని అమిత్? షా ఆరోపించారు. అయితే, తన మేనల్లుడిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలన్న 'దీదీ' కలలు ఎప్పటికీ నెరవేరవని ఎద్దేవా చేశారు. బంగాల్‌లోని పేదల కోసం ప్రస్తుతం అమలవుతున్న ఏ ప్రజా సంక్షేమ పథకాన్ని కూడా బీజేపీ రద్దు చేయదని హామీ ఇచ్చారు. వాస్తవానికి, తాము ఇంకా అదనపు పథకాలను కూడా ప్రారంభిస్తామని అన్నారు. సందేశ్‌ఖాలీతో పాటు, ఆర్.జి. కర్ ఆసుపత్రి, సౌత్ కలకత్తా లా కళాశాల దుర్గాపూర్‌లోని వైద్య కళాశాల ప్రాంగణాల్లో జరిగిన నేరాలను ప్రస్తావించారు. మహిళలకు భద్రతను కల్పించడంలో విఫలమయ్యారంటూ ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతల బాధ్యతలను పర్యవేక్షిస్తున్న ఒక మహిళగా ఉండి, రాత్రి 7 గంటల తర్వాత మహిళలు తమ ఇళ్లకే పరిమితం కావాలని చెప్పినందుకు దీదీ సిగ్గుపడాలని అన్నారు. అర్ధరాత్రి తర్వాత కూడా మహిళలు వీధుల్లో సంచరించినా, వారికి భద్రతను, రక్షణను తాము కచ్చితంగా కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**దశాబ్దాల నాటి గూర్ఖా సమస్యను ఆరు నెలల్లోనే పరిష్కరిస్తాం : అమిత్ షా**

అంతకుముందు బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే దశాబ్దాల నాటి గూర్ఖా సమస్యను ఆరు నెలల్లోనే పరిష్కరిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. గూర్ఖాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని బీజేపీ తప్ప మరే ఇతర పార్టీ కూడా కనుగొనలేదని పేర్కొన్నారు. గూర్ఖా సమాజం పట్ల తృణమూల్ కాంగ్రెస్ చేస్తున్న అన్యాయాన్ని అంతం చేస్తామని స్పష్టం చేశారు. గూర్ఖాలాండ్ ఉద్యమంలో పాల్గొన్న వారిపై ఉన్న కేసులను ఉపసంహరించుకుంటామని హామీ ఇచ్చారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గూర్ఖాల డిమాండ్లను పరిష్కరించేందుకు బీజేపీ ఒక పరిష్కారాన్ని తీసుకువస్తుందని చెప్పారు. డార్జిలింగ్‌లో జరిగిన ర్యాలీలో అమిత్ షా ఈ మేరకు ప్రసంగించారు.

## ఇరాన్ వార్ ఎఫెక్ట్.. భారత్‌లో తగ్గిన ఎరువుల ఉత్పత్తి

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు.. భారతీయ ఉత్పత్తి రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. భారతీయ ఎరువుల రంగంపై యుద్ధ ప్రభావం మరీ అధికంగా ఉన్నది. కేంద్ర వాణిజ్య శాఖ రిలీజ్ చేసిన డేటా తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. దేశంలో ఎరువుల ఉత్పత్తి సుమారు క్వార్టర్ వంతు పడిపోయినట్లు అధికారి డేటా పేర్కొన్నది. ఇండియాలో ఎరువుల ఉత్పత్తి మార్చిలో 24.6 శాతానికి పడిపోయినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఎరువుల తయారీలో సహజవాయువు చాలా కీలకమైంది. అయితే పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో నేచురల్ గ్యాస్ దిగుమతి క్షీణించింది. ఎరువుల ఉత్పత్తికి కీలకమైన సహజవాయువు తగ్గడంతో.. గత ఏడాదితో పోలిస్తే మార్చి నెలలో ఎరువుల ఉత్పత్తి 24.6 శాతం తగ్గినట్లు తెలుస్తోంది. నేచురల్ గ్యాస్ ద్వారా ఎక్కువగా యూరియాను ఉత్పత్తి చేస్తారు. భారతీయ ఎరువుల రంగంలో యూరియా చాలా ప్రాధానమైంది. విస్తృతమైన భారతీయ వ్యవసాయ రంగంలో యూరియాను ఎక్కువగా వినియోగిస్తుంటారు. హోర్ముజ్ జలసంధి మూసివేయడం వల్ల ఆ మార్గం ద్వారా రావాల్సిన సహజ ఇంధన సరఫరాలు పడిపోయాయి. దీని



వల్ల ఎరువుల ఉత్పత్తి కూడా గణనీయంగా తగ్గిపోయింది. ఫెర్టిలైజర్ ఉత్పత్తికి సంబంధించిన ఇన్‌పుట్స్ అన్నీ హోర్ముజ్ జలసంధి మార్గం ద్వారానే ఇండియాకు వస్తుంటాయి. అయితే అమెరికా,ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై దాడి చేయడంతో పరిస్థితులు తలకిందులయ్యాయి. ప్రపంచానికి అవసరమైన ఎరువుల్లో మూడో వంతు హోర్ముజ్ జలసంధి మార్గంలోనే వెళ్తుంటాయి. ఎరువులకు చెందిన ముడిసరుకుల సరఫరా దెబ్బతినడంతో.. దాని వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆహార ఉత్పత్తిలో కూడా అసమతుల్యత రానున్నది. 140 కోట్ల భారతీయ జనాభాకు వ్యవసాయమే ముఖ్యమైంది. సుమారు 45 శాతం దేశ ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడుతారు. ఇక ఆహార ధాన్యాల ఉత్పత్తిలో యూరియాను అధికంగా వాడుతున్నారు. ప్రస్తుతం ఇరాన్ వార్‌లో యూరియా ఉత్పత్తి పడిపోవడం, ఫలితంగా ఎరువుల ఉత్పత్తి తగ్గడం.. ఆ ప్రభావం భారతీయ వ్యవసాయ రంగాన్ని క్షీణింపచేసే అవకాశాలు ఉన్నాయి. ఫెర్టిలైజర్ల ఉత్పత్తి 24.6 శాతం పడిపోయినట్లు కేంద్ర వాణిజ్య శాఖ ప్రకటించడం ఆందోళనకర అంశమే.

## మరోసారి ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

**వాషింగ్టన్ :** ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందం మరికొన్ని గంటల్లో ముగియనుంది. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణను పొడిగించేది లేదని ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. హర్మూజ్ దిగ్బంధంతో ఇప్పటికే విజయం సాధించాం. అద్భుతమైన డీల్‌తో చర్చలకు ముగింపు పలుకుతాం'అని అన్నారు. ముందస్తు ప్రకటించినట్లు ఏప్రిల్ 22తో ఇరాన్‌పై అమెరికా కాల్పుల విమరణ ఒప్పందం ముగియనుంది. ఈ క్రమంలో ట్రంప్ సీఎన్‌బీసీ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో ఇరాన్‌తో ఒప్పందం విజయవంతంగా ముగిస్తాం. పశ్చిమాసియా యుద్ధ చర్చల్లో అమెరికా స్థానం బలంగా ఉంది. ప్రస్తుతం కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందం పొడిగించే అవకాశం లేదు. అమెరికా తన వ్యూహాత్మక ప్రయోజనాలను కాపాడుకునే దిశగా అమెరికా కాల్పుల విమరణ ధైర్యంగా తీసుకున్న నిర్ణయం. పొడిగింపులు అమెరికా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటాయి. ఈ నిర్ణయం అమెరికా తన చర్చా శక్తిని తగ్గించకుండా, ప్రత్యర్థులపై ఒత్తిడి కొనసాగించడానికి తీసుకున్నదని ఆయన సూచించారు. మేము చివరికి ఒక గొప్ప ఒప్పందాన్ని సాధిస్తాం. అమెరికా భవిష్యత్తు చర్చలు విజయవంతంగా ముగుస్తాయని, దేశానికి లాభదాయకమైన ఫలితాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## తమిళనాడు, బంగాల్‌లో ఎన్నికల ప్రచారానికి తెర-పోలింగ్‌కు ఈసీ ఏర్పాట్లు



తమిళనాడు, బంగాల్‌లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల ప్రచార గడువు ముగిసింది. రాజకీయ నేతల ప్రసంగాలు, భారీ బహిరంగ సభలు, రోడ్ షోలతో మారుమోగిన మైకులు ఈ సాయంత్రం 6 గంటల తర్వాత మూగబోయాయి. చివరి రోజు అన్ని పార్టీలు ముమ్మర ప్రచారం నిర్వహించాయి. తమిళనాడులోని మొత్తం 234 స్థానాలకు, బంగాల్‌లో తొలి విడతలో 152 సీట్లకు ఈ నెల 23న పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఆ రాష్ట్రంలో ఉన్న మొత్తం 234 శాసనసభ స్థానాలకు ఒకే విడతలో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుంది. మొత్తం 4 వేల 23 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. సుమారు 5.73 కోట్ల మంది ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వయోవృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం ఎన్నికల సంఘం ఇప్పటికే ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించింది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు, వేలాది పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. మే 4న ఓట్లు లెక్కించి ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. రాష్ట్రంలో ప్రధానంగా రెండు బలమైన కూటముల మధ్య పోటీ నెలకొంది. ఈ ఎన్నికల బరిలో డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్, ఎన్డీయే కూటమి అమీతుమీ తెల్చుకోనున్నాయి. వీటితో పాటు నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' కూడా తన సత్తచాటడానికి సిద్ధమైంది. తమిళనాడులో అధికార ఐవీఖ పార్టీ మొత్తంగా 164 స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇందులో భాగంగా కొలత్తూరు నుంచి ముఖ్యమంత్రి వీ.ఖ. స్టాలిన్? బరిలో ఉన్నారు. డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ (చెపాక్–తిరువల్లికేణి), సెంథిల్ బాలాజీ (కోయంబత్తూరు సౌత్) సహా ఇతర మంత్రులు పోటీ చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి నుంచి అన్నాడీఎంకే అగ్రనేత ఎడప్పాడి కె. పళనిస్వామి (ఎడప్పాడి), బీజేపీ నేతలు ఎల్.మురుగన్, తమిళసై సౌందరరాజన్? బరిలో ఉన్నారు. విజయ్ నేతృత్వంలోని ుఎఖ మొత్తం 234 స్థానాల్లో పోటీ చేస్తుండగా, విజయ్? పెరంబూర్, తిరుచ్చి తూర్పు నుంచి పోటీ చేస్తున్నారు. బంగాల్ శాసనసభ ఎన్నికల తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 152 అసెంబ్లీ నియోజకవర్గాల్లో హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం ముగిసింది. ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మొత్తం 1,478 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 16 జిల్లాల్లో పోలింగ్ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6.82 కోట్ల మంది ఓటర్లు ఉండగా మొదటి విడత ఎన్నికల్లో సుమారు 3.5 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 వేలకుపైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. దాదాపు 10 వేల 361 పోలింగ్ కేంద్రాలను పూర్తిగా మహిళా సిబ్బందితోనే నిర్వహించనున్నారు. వృద్ధులు, వికలాంగుల కోసం వీల్ చైర్లు, ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, నీడ వంటి వసతులను కల్పించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు వేలాది పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

**2.5 లక్షల మంది సాయుధ సిబ్బందితో భద్రత ఏర్పాట్లు**

మరోవైపు ఎన్నికలు సజావుగా సాగేందుకు సుమారు 2.5 లక్షల మంది సాయుధ సిబ్బందిని ఎన్నికల సంఘం మోహరించింది. 8 వేల కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలను అత్యంత సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. మాల్దా, ముర్షిదాబాద్, ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఈసారి ఎన్నికల ప్రచారంలో ఎస్ఐఆర్ అంశం రాజకీయంగా తీవ్ర వివాదస్పదమైంది. ఒక్క ముర్షిదాబాద్‌లోనే 7.4 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించడం రాజకీయ దుమారం రేపింది. బంగాల్‌లో మిగిలిన 142 అసెంబ్లీ స్థానాలకు ఈ నెల 29న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. వీటితో పాటు ఇటీవల జరిగిన కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రానున్నాయి.

**భవానీపూర్‌పైనే అందరి దృష్టి**

బంగాల్‌లో టీఎంసీ, బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ(ఎం) బరిలో ఉండగా, తీవ్ర పోటీ మాత్రం టీఎంసీ–బీజేపీ మధ్య నెలకొంది. ముఖ్యంగా భవానీపూర్ నియోజకవర్గంపైనే అందరి దృష్టి నెలకొంది. బంగాల్ సీఎం మమతా బెనర్జీ, ప్రతిపక్ష బీజేపీ నేత సువేందు అధికారి మధ్య హోరాహోరీ పోరు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. 2021లో జరిగిన ఎన్నికల్లో బీజేపీకి 77 సీట్లు రాగా, మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) 213 సీట్లతో భారీ విజయాన్ని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

**మమతా –**

**CHANGE OF NAME**

I, **Thalari Anjaiah @ Thalari Anjay Kumar,** (Aadhaar No. 6798 7981 6496) S/o T. Bramhaih, aged 34 years, Hindu, residing at D.No. 1/47, B C Colony, Near Anjaneya Swamy Temple, N. Thimmapuram Village, Guntakal Mandal, Anantapuramu District, hereby declare that my name has been written as "Thalari Anjaiah"in certain records, whereas my correct name is"Thalari Anjay Kumar". Henceforth, I shall be known as **Thalari Anjay Kumar** for all purposes.

# రేవంత్ రాహువు.. కేసీఆర్ కేతువు

-మొదటిపేజీ తరువాయి

శంకుస్థాపన చేశారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు గుగ్గిళ్ల రమేశ్, బోయినిపల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి తదితరులతో మీడియాతో రేవంత్ రెడ్డి, కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ..'కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా అమృత్- 2 పథకంలో భాగంగా 3 చెరువుల పునరుజ్జీవం కోసం 5 కోట్ల 82 లక్షల రూపాయల నిధులను కేంద్రం మంజూరు చేసింది. అందులో భాగంగా 1 కోటి 98 లక్షల రూపాయలతో ఈరోజు రేకుర్తి చెరువు పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది. డ్రైనేజీ నీరు చెరువులోకి రాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు రేకుర్తి చెరువును అందంగా తీర్చిదిద్ది కరీంనగర్ ప్రజలు కుటుంబాలతో కలిసి వచ్చి సేద తీరేలా మినీ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా. దీంతోపాటు కరీంనగర్ గల్లీలోని రోడ్లను నిర్మించాలని నిర్ణయించాం. రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ లో గుంతలు పడ్డ అన్ని గల్లీల్లో రోడ్లను నిర్మిస్తాం.

**రేవంత్ రాహువు.. కేసీఆర్ కేతువు..**

ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్, రేవంత్ రెడ్డి ఒకరినొకరు తిట్టుకుంటున్నారు. నువ్వు చావాలని ఒకరు, నేను చావాలని కోరుకుంటావా? అని ఇంకొకరు చావుల గురించి మాట్లాడుకుంటున్నారు. నిజానికి వీళ్లిద్దరూ కలిసి తెలంగాణ ప్రజలను సంపుకొనితింటున్నారు. కాళేశ్వరం విషయంలో లక్ష కోట్ల రూపాయల స్కాం జరిగిందని గత ఎన్నికల్లో పదేపదే చెప్పిన రేవంత్ రెడ్డి.. సీఎం అయ్యాక



అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీ అక్రమాలపైనే విచారణ జరపాలని సీబీఐకి లేఖ రాశారు. నిజానికి వాటి విలువ రూ.9 వేల కోట్లు మాత్రమే. డిజైన్ లోపాలవల్లే ఆయా బ్యారేజీలు డ్యామేజీ అయ్యాయని అందరికీ తెలుసు. అయినా లక్ష కోట్ల ధనం వృథాపైనా, అవినీతిపైన సీబీఐ విచారణ జరపాలని ఎందుకు కోరడం లేదు? కేసీఆర్ కుటుంబాన్ని కాపాడటానికే రేవంత్ రెడ్డి చాలా తెలివిగా 9 వేల కోట్లపైనే విచారణ జరపాలని సీబీఐ లేఖ రాస్తున్నారు. మోటార్ల కొనుగోలులోనే పెద్ద అవినీతి చేశారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి వ్యవహారంపై కాళేశ్వరం విషయంలో వీళ్లు ఆడుతున్న డ్రామాలపై తెలంగాణ ప్రజలకు త్వరలోనే లేఖ రాస్తాం.

జీవన్ రెడ్డి విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద విధానాలను పాటిస్తోంది. జీవన్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవడం ఇష్టం లేక అలిగి ఢిల్లీ పోయారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వాళ్లే బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు కోసం పోయారని అంటున్నారు. అన్నీ అబద్దాలే. బీఆర్ఎస్ తో బీజేపీ పొత్తే ఉండదు. బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ దే. భవిష్యత్తులో జరిగేది కూడా అదే. బీజేపీ ఎన్నడూ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలొస్తే బీజేపీ గెలుస్తుంది. తన సీటు ఖాళీ అవుతుందనే భయంతోనే రేవంత్ రెడ్డి ఏకంగా రాహుల్ గాంధీ సీటుకు ఎసరు పెట్టారు. తెలంగాణలో బీజేపీ గెలిచే అవకాశాల్లేవని జీవన్ రెడ్డి అన్నంత మాత్రాన నిజం కాబోదు. ఆ మాటకొస్తే నిజామాబాద్ లో ఎవరు గెలిచారు. తెలంగాణలో 8 ఎంపీ సీట్లు బీజేపీ గెలుచుకుంది.

**తేజస్వీ సూర్య కామెంట్స్‌పై..**

తేజస్వీ సూర్య వ్యాఖ్యలను కాంగ్రెస్, బీఆర్ఎస్ వక్రీకరించాయి. తెలంగాణ ఉద్యమకారులను దేశ భక్తులతో పోల్చారని తేజస్వీ నాతో చెప్పారు. దేశ విభజన సమయంలో కాంగ్రెస్, బ్రిటీషర్ల విధానాల వల్ల లక్షలాది మంది చనిపోయారు. తెలంగాణ విషయంలోనూ కాంగ్రెస్ చేసిన తప్పిదాల వల్ల 1400 మంది బలిదానమయ్యారని తేజస్వీ చెప్పారు. ఈ విషయాన్ని వక్రీకరించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. నిజానికి పార్లమెంట్ లో కాంగ్రెస్ ఎంపీలే తెలంగాణ బిల్లును వ్యతిరేకిస్తే.. అడ్డుకుని తెలంగాణ బిల్లును ఆమోదించి సుష్మాస్వరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీలే కదా. ఆనాడు సోనియాగాంధీని బలిదేవత అని రేవంత్ రెడ్డే చెప్పారు కదా. అట్లాంటి వ్యక్తి కేబినెట్ లో మంత్రులుగా ఉన్న వాళ్లు బీజేపీని విమర్శించడం హాస్యాస్పదం అంటూ వ్యాఖ్యలు చేశారు.

# కాంగ్రెస్ సీఎం.. ఎన్డీఏ నేతలతో స్నేహం

**హైదరాబాద్ :** జాతీయ రాజకీయాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెంటర్ ఆఫ్ ద అట్రాక్షన్ గా నిలుస్తున్నారు. ఎన్డీఏ నేతలతో ఆయన నెరుపుతున్న స్నేహం జాతీయ మీడియాను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రధానంగా కేంద్రం తీసుకువచ్చిన డీలిమిటేషన్ బిల్లుపై తొలి నుంచి తీవ్ర వ్యతిరేక స్వరం వినిపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర దక్షిణాది సీఎంలను కార్యోన్ముఖులు చేశారని అంటున్నారు. దీంతో అటు కాంగ్రెస్ పార్టీలో ఒక్కసారిగా రేవంత్ రెడ్డికి ప్రాధాన్యం పెరిగింది. ఇలాంటి మయంలో ఆయన ఎన్డీఏ నేతల విందు భేటీకి హాజరై తనదైన రాజకీయాన్ని ఆవిష్కరించారనే చర్చకు కేంద్ర బిందువుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం జాతీయ రాజకీయ పరిణామాలు గమనిస్తే అధికార ఎన్డీఏ కూటమి, విపక్ష ఇండియా కూటమికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు ఉన్నాయి. కానీ, కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఎన్డీఏ కూటమి నేతలు నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ భేటీకి హాజరుకావడం తీవ్ర చర్చనీయాంశంగా మారిందని అంటున్నారు. మహిళా బిల్లు ఓడిపోయిన కారణంగా అటు బీజేపీ పెద్దలు, ఇటు కాంగ్రెస్ నేతలు తదుపరి వ్యూహంపై సమాలోచనలు చేస్తున్న సమయంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎన్డీఏ ఎంపీలు, ఇతర నేతలతో సరదాగా గడపడమే హాట్ టాపిక్ అవుతోంది. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉన్నారు. శుక్రవారం మహిళా బిల్లుపై ఓటింగ్ నిర్వహించిన కారణంగా ఆయన దేశ రాజధానిలో ఉండి విపక్షాన్ని సంఘటితం చేయడంపైనే దృష్టి పెట్టారు. ఇక కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించి తమ మాట నెగ్గించుకున్నామని సంబరాలు చేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో





ఆయన శనివారం ఉదయం ఏపీకి చెందిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఇంటికి వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది ఎంపీలకు కేంద్ర మంత్రి విందు ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి మంత్రులు రామ్మోహననాయుడు, కుమారస్వామి హాజరయ్యారు. అదేవిధంగా ఏపీకి చెందిన పలువురు టీడీపీ సీనియర్లు వెళ్లారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి కూడా వారిని కలిసేందుకు మంత్రి శ్రీనివాసవర్మ నివాసానికి వెళ్లారని అంటున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణకు చెందిన బీజేపీ నేత లక్ష్మణ్ కూడా హాజరయ్యారు. అంతా కలిసి సరదాగా మాట్లాడుకున్నారు. రాజకీయానికి అతీతంగా జరిగిన ఈ కార్యక్రమానికి చెందిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. విభిన్న రాజకీయ వేదికల్లో ఉన్న ముఖ్య నేతలు ఒక చోట కలుసుకోవడం, సరదాగా నవ్వుతో మాట్లాడుకోవడం అరుదైన సంఘటనగా వ్యాఖ్యానిస్తున్నారు. సీఎం రేవంత్ ప్రత్యేక ఆకర్షణగా నిలవడమే కాకుండా జాతీయ స్థాయిలో ఆయన ప్రాధాన్యత పెరగడంతో ఈ కార్యక్రమం కూడా అందరి దృష్టిని ఆకర్షించిందని చెబుతున్నారు.

# ప్రైవేట్ వీడియోలతో బాలికలు, యువతుల్ని బ్లాక్ మెయిల్

**హైదరాబాద్ :** సోషల్ మీడియా వేదికగా చేసుకుని బాలికలు, యువతులను మోసం చేస్తున్న కోడూరి చంద్రశేఖర్ ఆజాద్ అలియాస్ అర్జున్ ను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఖరీదైన కార్లు, పబ్‌లలో దిగిన ఫొటోలను చూపిస్తూ తాను రిచ్ ఫ్యామిలీకి చెందినవాడినని నమ్మించి చాటింగ్ ద్వారా అమ్మాయిలకు దగ్గరయ్యేవాడు. తరువాత ప్రేమ పేరుతో లోబరుచుకుని వారితో ఏకాంతంగా గడిపిన వీడియోలు, ఫొటోలతో బ్లాక్ మెయిల్ చేసి డబ్బు గుంజుతున్నట్లు గుర్తించారు. గడిచిన రెండేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 20 మందికి పైగా యువతులను అర్జున్ మోసం చేసినట్లు తెలుస్తోంది. బాధిత యువతుల ఫిర్యాదుతో నిందితుడిపై మరో 3 కేసులు నమోదు చేశారు. మరో కేసును నార్సింగి పీఎస్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. జూబ్లీహిల్స్ సీఐ శ్రీనివాసులురెడ్డి, ఎస్సై వినోద్‌కుమార్ దర్యాప్తు చేపట్టారు.

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం చామళ్లమూడికి చెందిన ఆజాద్ అలియాస్ అర్జున్ ప్రస్తుతం మియాపూర్‌లో ఉంటున్నాడు. ధనవంతుల ఇళ్లల్లో పనిచేసే డ్రైవర్స్, వాచ్‌మెన్, ఇతర సిబ్బందితో పరిచయం పెంచుకుని వారికి కొంత నగదు ఇస్తూ ఆ ఇంట్లోని బాలికలు, యువతుల్ని ట్రాప్ చేసేవాడు. నిందితుడు అర్జున్ కేవలం సోషల్ మీడియా చాటింగ్‌కే పరిమితం కాలేదు. బాలికలు, యువతులతో ఏకాంతంగా ఉన్న గడిపిన సమయంలో రహస్యంగా ఫొటోలు, వీడియోలు తీసేవాడు. తనతో శారీరక సంబంధం పెట్టుకున్న వారికి ఆ ప్రైవేట్ వీడియోలు చూపించి బాధితులను బ్లాక్ మెయిల్ చేసేవాడు. వారి వద్ద నుంచి వేల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసేవాడు. జూబ్లీహిల్స్‌కు చెందిన ఒక 15 ఏళ్ల బాలికకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమయ్యాడు. తరువాత మాయమాటలతో బాలికను లోబరుచుకున్నాడు. రాత్రివేళ ఎవరూ లేని సమయంలో ఇంటికెళ్లి బాలికను కలిసేవాడు. ఇది గమనించిన బాలిక తల్లి



ఫిర్యాదుతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోక్సో కేసులో జైలుకు వెళ్లినా, బయటకు వచ్చాక మళ్లీ ఆ బాలికను వేధించాడు. వారి డ్రైవర్ కృష్ణ, అతడి భార్య సరస్వతి సెల్‌ఫోన్లలో ఆ బాలిక నిందితుడు అర్జున్‌తో తరచుగా మాట్లాడేది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమెతో నిందితుడు ఏకాంతంగా గడిపేవాడు. ఈ విషయం ఇంట్లోవాళ్లకు చెబుతానంటూ డ్రైవర్ భార్య బాలికను బెదిరించింది. మరోవైపు అర్జున్ కూడా బెదిరించడంతో ఇంట్లో దాచిపెట్టిన రూ.29 లక్షల నగదును చోరీ చేసిన బాలిక తనను బ్లాక్ మెయిల్ చేస్తున్న అర్జున్‌కు రూ.13 లక్షలు ఇవ్వగా, డ్రైవర్ భార్య సరస్వతికి 10 లక్షలు ఇచ్చినట్టు ఫిర్యాదు చేశారు. నార్సింగికి చెందిన మరో యువతిని కూడా నిందితుడు మోసం చేశాడు. గుంటూరులో కాలేజీలో చేరేందుకు వెళ్లిన ఆమెను హోటల్‌కు తీసుకెళ్లి శారీరకంగా కలిశాడు. తరువాత పలుమార్లు ఇద్దరూ పబ్‌లు, హోటళ్లకు వెళ్లారు. ఆ తరువాత ప్రైవేట్ వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించి ఆమె నుంచి గోల్డ్ చైన్ కాజేశాడు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారో ఓ కంట కనిపెట్టాలని, వారి చర్యలు కొంచెం భిన్నంగా, అనుమానంగా కనిపిస్తే విషయాలు ఆరాతీయాలని లేకపోతే దారుణాలు జరిగే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు.

## నేరుగా చేపట్టే నియామకాల్లో 95 శాతం స్థానికులకే

-మొదటిపేజీ తరువాయి

పునర్వ్యవస్థీకరిస్తూ కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం గెజిట్‌లో నోటిఫై చేసింది. దీంతో ఇప్పటి వరకు అమల్లో ఉన్న పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్-1975 రద్దై కేంద్ర ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన ఏపీ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్-2005 నిబంధనలు అమల్లోకి వచ్చాయి. రాష్ట్రంలో 26 జిల్లాల ప్రాతిపదికన కొత్త జోన్‌ల విధానాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవలే 2 కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడంతో 28 జిల్లాలకు కొత్త గెజిట్ నోటిఫికేషన్ కోసం కేంద్రానికి మళ్లీ ప్రతిపాదన పంపనున్నారు. ఇప్పుడు జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం 26 జిల్లాలు, 6 జోన్‌లు, రెండు మల్టీజోన్‌ల స్థాయిలో లోకల్ కేడర్ వ్యవస్థ అమలులోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని పోస్టుల్ని 27 నెలల్లోగా ఈ కేడర్‌లలోకి సర్దుబాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది.

**ప్రధానమైన మార్పులు ఇవీ!**

కొత్త నిబంధనల ప్రకారం జూనియర్ అసిస్టెంట్, దానికి సమానమైన, దానికంటే తక్కువస్థాయి పోస్టులకు, ఉపాధ్యాయ పోస్టులకు జిల్లా యూనిట్‌గా పరిగణిస్తారు. జూనియర్ అసిస్టెంట్ కంటే పైస్థాయి నుంచి సూపరింటెండెంట్ వరకు, ఒకటో స్థాయి గెజిటెడ్ పోస్టులకు జోన్ యూనిట్‌గా పరిగణిస్తారు. ఆ పైస్థాయి నుంచి డిప్యూటీ కలెక్టర్ వరకు, వాటికి సమానమైన పోస్టులకు మల్టీజోన్‌ని లోకల్ ఏరియా లేదా కేడర్ యూనిట్‌గా పరిగణిస్తారు. ఇప్పటి వరకు రాష్ట్రస్థాయి పోస్టులుగా ఉన్నవి ఇకపై మల్టీజోన్ పోస్టులుగా మారతాయి. ఆంధ్రప్రదేశ్ సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాలు, ప్రత్యేక కార్యాలయాలు, సంస్థలు, రాష్ట్రస్థాయి కార్యాలయాలు, రాజధాని ప్రాంతంలోని పోలీసు ఉద్యోగాలకు ఈ లోకల్ ఏరియా నిబంధనలు వర్తించవు.

ప్రస్తుతం జిల్లా స్థాయి నియామకాల్లో 80:20 నిష్పత్తి, జోనల్ స్థాయిలో 70:30 నిష్పత్తిలో స్థానిక, స్థానికేతర కోటా అమలు చేస్తున్నారు. ఇకపై నేరుగా చేపట్టే అన్ని స్థాయిల ఉద్యోగ నియామకాల్లో 95 శాతం స్థానికులకు, 5 శాతం స్థానికేతరులకు కోటా ఉంటుంది. స్థానిక అభ్యర్థులు లేకపోతే 3 సంవత్సరాల వరకు పోస్టుని క్యారీ ఫార్వర్డ్ చేస్తారు. కనీసం ఒక పోస్టునైనా ఓపెన్ కేటగిరీగా ఉంచాలన్న నిబంధన ఉంది. మల్టీజోన్-1 పరిధిలో జోన్-1లో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలు ఉంటాయి. అదే విధంగా జోన్-2లో అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలు వస్తాయి. జోన్-3 పరిధిలో పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలు ఉన్నాయి. మల్టీజోన్-2 పరిధిలో జోన్-4లో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు ఉన్నాయి. జోన్-5లో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాలు ఉన్నాయి. జోన్-6 లో నంద్యాల, అనంతపురం, కర్నూలు, శ్రీసత్యసాయి జిల్లాలు చేరాయి.

## సింగపూర్ పర్యటనలో ఏపీ మంత్రుల

-మొదటిపేజీ తరువాయి

జనార్ధన్‌రెడ్డిలకు విమానాశ్రయంలో అక్కడి తెలుగు అసోసియేషన్ ఘన స్వాగతం పలికింది. తర్వాత మంత్రుల బృందం సింగపూర్ విదేశీ వ్యవహారాలు, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి గన్ సియో హువాంగ్‌తో భేటీ అయింది. సింగపూర్‌లోని భారత హై కమిషనర్ సమక్షంలో జరిగిన సమావేశంలో భారత్ --సింగపూర్ మధ్య ఉన్న దీర్ఘకాలిక స్నేహ సంబంధాలు, ఆర్థిక భాగస్వామ్యం, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరు దేశాల నేతలు చర్చించారు. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణ, మౌలిక వసతులు, లాజిస్టిక్స్, పునరుత్పాదక శక్తి రంగాల్లో సహకారంపై చర్చ జరిగింది. స్మార్ట్ సిటీస్, అర్బన్ ప్లానింగ్, వ్యర్థాల నిర్వహణలో సింగపూర్ నైపుణ్య వినియోగం, నైపుణ్యాభివృద్ధి, వృత్తిపరమైన విద్య, శిక్షణ కార్యక్రమాలు, ఫిన్‌టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి టెక్నాలజీ రంగాల్లో భాగస్వామ్యం వంటి అంశాలపై విస్తృత స్థాయిలో చర్చలు జరిగాయి. సింగపూర్‌లోని ఆధునిక పరిపాలన విధానాలు, నగరాభివృద్ధి నమూనాలు, సుస్థిర అభివృద్ధి అంశాలపై ఆ దేశ ప్రభుత్వం శిక్షణ ఇవ్వనుంది. సమావేశం పూర్తి సానుకూల వాతావరణంలో జరిగిందని, భవిష్యత్తులో ఇరు దేశాల సంబంధాలు మరింత బలపడతాయని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.

**లైఫ్‌స్టైల్ సెంటర్ టాంపైన్స్ హబ్ సందర్శన**

అనంతరం సింగపూర్‌లో అతిపెద్ద లైఫ్ స్టైల్ సెంటర్‌గా ఉన్న అవర్ టాంపైన్స్ హబ్‌ను మంత్రుల బృందం సందర్శించింది. క్రీడలు, థియేటర్లు, స్విమ్మింగ్ పూల్స్, లైబ్రరీలు, షాపింగ్ మాల్‌తో టాంపైన్స్ హబ్ రిక్రియేషన్ హబ్‌గా ఉంది. అవర్ టాంపినీస్ హబ్‌లో ఉన్న ఫెస్టివ్ ఆర్ట్స్ థియేటర్‌ను మంత్రులు సందర్శించారు. సింగపూర్ సామాజిక నిర్మాణం,ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలపై అక్కడి అధికారులు మంత్రులకు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పర్యటనలో సింగపూర్‌లో ఆధునిక పరిపాలనా విధానాలను, మౌలిక సదుపాయాల అభివృద్ధిని మంత్రుల బృందం అధ్యయనం చేయనుంది. సింగపూర్ ప్రభుత్వం, ప్రపంచ బ్యాంక్‌తో సింగపూర్-ఏపీ జాయింట్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ వరల్డ్ క్లాస్ అవగాహన ఒప్పందంలో భాగంగా, సింగపూర్ పాలన నమూనా, రాజకీయ జవాబుదారీతనం, నేషన్ ఫస్ట్ వంటి నాయకత్వ సూత్రాలపై నిర్వహించే ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమంలో మంత్రులు పాల్గొంటారు.

# ధనిక రాష్ట్రం.. పేద ప్రజలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రం దేశంలో తలసరి ఆదాయం, జీడీపీ పెరుగుదల పరంగా అగ్రస్థానంలో నిలుస్తోంది. హైదరాబాద్ ప్రపంచ స్థాయి టెక్ హబ్‌గా, పరిశ్రమల నగరంగా పేరు తెచ్చుకుంటే రాష్ట్రం మొత్తంగా "ధనిక రాష్ట్రం"గా ప్రచారం కూడా బలమైంది. కానీ ఇటీవల వచ్చిన సమగ్ర సామాజిక ఆర్థిక కుల సర్వే సమాచారం ఒక వేర్వేరు రాష్ట్రంలోని సంపద కొంత మంది కులాల, కుటుంబాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉందని తెలుస్తోంది. జనాభాలో 67% మంది పేదరికంలోనే మగ్గుతున్నారు. అంటే ధనిక రాష్ట్రం అంటే సంపద కొందరి చేతుల్లో మాత్రమే ఉండి, అధికారం భూమి అవకాశాలు కూడా వారి చేతిలోకి వెళ్లిన స్థితి.తలసరి ఆదాయం పరంగా తెలంగాణ దేశంలో మొదటి?రెండో స్థానంలో ఉండటం వాస్తవం. 2023?24 అంచనాల ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయం సుమారు రూ.3.5?3.8 లక్షల మధ్య ఉంది. కానీ ఈ సగటు పైన ఉండిపోతూ, ఉపాధి, ఆస్తులు, అప్పులు, విద్య, ఆరోగ్యం వంటి 42 సూచీల ఆధారంగా తయారు చేసిన సోషియో?ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయ్‌మెంట్, పొలిటికల్ అండ్ క్యాస్ట్ సర్వే-2024 ప్రకారం రాష్ట్ర జనాభాలో 67 శాతం మంది ప్రజలు కనీస జీవన ప్రమాణం కూడా అందుకోలేని స్థితిలో ఉన్నారు. అంటే మొత్తం ధనం కొందరి కుటుంబాల కుటుంబాల్లో మాత్రమే ఒక చక్రంలా తిరుగుతూ, మిగతా భాగానికి హక్కు బాధ్యత స్టేటస్ లేకుండా పోయింది.ప్రభుత్వం 42 సూచీల ఆధారంగా కాంపోజిట్ బ్యాక్‌వర్డ్‌నెస్ ఇండెక్స్ (సీబీఐ) తయారు చేసింది. చదువు, ఉద్యోగం, ఆదాయం, ఆస్తులు, అప్పులు, రాజకీయ ప్రాతినిధ్యం, నివాస సౌకర్యాలు, విదుద్యుత్, తాగునీరు, ఆరోగ్య సేవలు వంటివాటిని స్కోర్‌లుగా మార్చారు. ఈ స్కోర్ 0?126 మధ్య ఉంటుంది. 0 నుంచి 81 లోప తీవ్ర పేదరికం, సామాజిక?ఆర్థికంగా బాహ్యంగా వెనుకబడిన స్థితి. 81 కంటే ఎక్కువ ఉంటే సాపేక్షంగా మెరుగైన, స్థిరపడిన స్థితి. సర్వేలో 242 కులాల్లో 135 కులాలు 0?81 శ్రేణిలో ఉన్నాయి. అంటే రాష్ట్రంలోని సగానికన్నా ఎక్కువ కులాలు దీర్ఘకాలిక పేదరిక చక్రంలో ఉన్నాయి. ఈ సీబీఐ స్కోర్‌లను కులం?ప్రాంతం?జెండర్ వారీగా విశ్లేషిస్తే, ఎవరికి ఎలా అవకాశాలు అందడం లేదో స్పష్టం అవుతుంది. షెడ్యూల్డ్ కాస్ట్(ఎస్సీ)లో 97 శాతం మంది రాష్ట్ర సగటు కన్నా తక్కువ స్థాయిలో ఉన్నారని సీబీఐ సూచిస్తోంది. వ్యవసాయ కూలీలు, దస్తూరీ పనులు, అస్థిర ఉద్యోగాలు, అప్పుల బరువు, విద్యలో ప్రవేశాల పరిమితి, గుడిసెల ప్రజానీకంగా ఉండడం వారిని పేదరిక చక్రంలో పట్టుకుని పెట్టాయి. ఈ కులాలకు చెందిన భూములు, ఆస్తులు చాలా తక్కువగా ఉండడం వారి స్థితిని మరింత గంభీరంగా మార్చింది. షెడ్యూల్డ్ ట్రైబ్స్(ఎస్టీ) 99 శాతం మంది రాష్ట్ర సగటు కంటే తక్కువ స్థాయిలో ఉన్నారు. అటవీ?పర్వత ప్రాంతాల్లో నివాసం, ప్రపంచానికి దూరం, ఆధునిక వనరులు?ఉద్యోగాలు అందకపోవడం వారి స్థితిని మరింత గంభీరంగా చేస్తున్నది. వారికి దగ్గరలో ఉన్న వనరులు కూడా సరైన విధంగా ప్రయోజనం చేకూరడం లేదు. ఇక బ్యాక్‌వర్డ్ క్లాసెస్(బీసీలు) 71 శాతం రాష్ట్ర సగటు కంటే తక్కువ స్థాయిలో ఉన్నారు. రాష్ట్ర జనాభాలో బీసీలు 56% మందిగా ఉండడం వల్ల వీరు కూడా "సింహభాగం" కన్నా ఎక్కువ వెనుకబడి ఉన్నారు.హైదరాబాద్ చూస్తే ఎత్తయిన భవనాలు కనిపిస్తాయి. అంటే సంపద కొందరి చేతుల్లోనే ఉంది. తెలంగాణలో ఆర్థికంగా బాగున్న కులాలు రెడ్డి, కరణం, బ్రాహ్మణులు, కోమటి, పట్నాయక్‌లు, వర్మ, ఓసీ క్రిస్టియన్లు, అయ్యంగార్లు, కమ్మ, అయ్యంగులు, వెలమ, రాజు, కాపులు తదతరులు ఉన్నారు. బీసీలలో తెలంగాణలో 56 శాతం ఉన్నారు. ఎస్సీలు 15 శాతం, ఎస్టీలు 10 శాతం, ఓసీలు 15

# గొల్లప్రోలు లో అంబరాన్నంటిన 'చంద్రన్న' జన్మదిన వేడుకలు

అలుపెరగని పోరాట యోధుడు చంద్రబాబు: టిడిపి శ్రేణులు
అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు గొల్లప్రోలు పట్టణ అధ్యక్షులు గుంద్ర సుబ్బారావు
రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పరితపించే మహోన్నత నేత నారా చంద్రబాబు నాయుడు.
అన్నా క్యాంటీన్ వద్ద ప్రజలకు ఉచిత అన్నదానం
ప్రజలకు స్వయంగా భోజనం వడ్డించిన గుంద్ర సుబ్బారావు.
ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పేదలకు అండగా ఉంటాం.
అన్న క్యాంటీన్లు పేదల ఆకలి తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.
టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు గుంద్ర సుబ్బారావు
ప్రపంచ పటంలో తెలుగు ఖ్యాతిని చాటిచెప్పిన నాయకుడు చంద్రబాబు: తెదేపా శ్రేణులు.







**కాకినాడ జిల్లా. (ప్రజా జ్యోతి ) గొల్లప్రోలు ప్రతినిధి. బోర శివారెడ్డి.** పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు వర్మ ఆదేశాలు మేరకు ఆంధ్రప్రదేశ్ నవనిర్మాణ సారథి, తెలుగుజాతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు టౌన్ లో సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి పండుగ వాతావరణంలో ఈ వేడుకలను నిర్వహించారు. అనంతరం అన్న క్యాంటీన్ వద్ద నిరుపేదలకు, కార్మికులు, వృద్ధులు, మహిళలు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచిత అన్నదానం నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. స్వయంగా ఆయనే భోజనం వడ్డిస్తూ సేవా భావాన్ని ప్రదర్శించారు. అనంతరం గుంద్ర సుబ్బారావు ప్రజలతో కలిసి భోజనం చేసి భోజనం నాణ్యత పై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుంద్ర సుబ్బారావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మచ్చలేని మహోన్నత నాయకుడని కొనియాడారు. 76.ఏళ్ల ప్రాయంలోనూ యువకుడిని తలపించే ఉత్సాహంతో, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ఆయన అలుపెరగని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాజధాని లేని రాష్ట్రానికి అమరావతి వంటి అద్భుతమైన రాజధానిని కానుకగా అందించిన దార్శనికుడు ఆయనేనని కొనియాడారు. హైదరాబాద్ నగరం నేడు ప్రపంచస్థాయి ఐటీ హబ్‌గా నిలిచిందంటే అది చంద్రబాబు దార్శనికతకు నిదర్శనమని, అదే తరహాలో ఏపీని కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు విదేశీ కంపెనీలను రప్పిస్తూ లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. "తెలుగు జాతి, మానవ సృష్టి ఉన్నంతకాలం చంద్రన్న పేరు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది" అని ఆయన భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి జోడెడ్లలా దూసుకుపోతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నేత నారా లోకేష్‌ల సమన్వయంతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. భద్రాచల సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు . మెయిన్ రోడ్డు రాయవరం సెంటర్లో మధ్య కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.. టిడిపి శ్రేణులు హుషారుగా , జోష్ తో బాణాసంచా కాల్చారు. టిడిపి కార్యకర్తలు చంద్రబాబు పాటలకు స్టెప్పులు వేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు గుంద్ర సుబ్బారావు, వార్డు కౌన్సిలర్లు, అభిమానులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నీటి పొదుపుతోనే జీవకోటికి రక్షణ









**మర్రిగూడెం పాఠశాలలో 'జల్ పక్వాడ' కార్యక్రమం**
**వ్యాసరచన పోటీలు, తల్లిదండ్రుల సమావేశం నిర్వహణ**
**ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలను పెంచాలి: ఉపాధ్యాయుల పిలుపు**

**కూనవరం, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జల్ పక్వాడ' కార్యక్రమంలో భాగంగా కూనవరం మండలం మర్రిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. నీటి సంరక్షణపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. "నీటి సంరక్షణ మనందరి బాధ్యత" రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగంపై పాఠశాల విద్యా కమిటీ, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పెరుగుతున్న మంచినీటి, సాగునీటి ఎద్దడిని నివారించాలంటే భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని అవగాహన కల్పించారు. గ్రామంలోని చెరువుల ప్రాముఖ్యతను, వాటి సంరక్షణ ఆవశ్యకతను చర్చించారు. ఇదే అంశంపై 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'బడి పిలుస్తుంది' ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య' పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచడంపై ప్రధానంగా సమీక్ష నిర్వహించారు. 'బడి పిలుస్తుంది' కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు వివిధ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులను వివరించారు. ముఖ్యంగా ఆరో తరగతిలో కొత్తగా చేరే విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తూ, మర్రిగూడెం ఉన్నత పాఠశాలలో చేరడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు రాధా, భవాని,అనిల్ కుమార్,సీత, శాంతి,కాళేశ్వరరావు, కామేశ్వరరావు,రాజులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మెయిన్స్ ఫలితాలలో బీరం శ్రీధర్ రెడ్డి విద్యార్థుల విజయకేతనం



**లక్కిరెడ్డిపల్లి, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** ఎన్‌టిఏ ప్రకటించిన జేఈఈ మెయిన్స్ 2026 (సెషన్--2) ఫలితాలలో బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కాలేజ్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల చైర్మన్ బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రాంత విద్యార్థులు ఐఐటీ శిక్షణ కోసం గతంలో ఎంతో వ్యయప్రయాసలతో సుదూర ప్రాంతాలకు వెళ్తుండేవారని గుర్తుచేశారు. తల్లిదండ్రుల కోరిక మేరకు ఉన్నత ప్రమాణాలతో, ఎక్కడా రాజీ పడకుండా ఐఐటీ శిక్షణతో కూడిన కళాశాలను 2021లో ప్రారంభించామని తెలిపారు. కళాశాల ప్రారంభం నుండి జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ విజయాలకు నిలయంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. విజయ పరంపరను కొనసాగిస్తూ ఈసారి ప్రకటించిన మెయిన్స్ ఫలితాలలో గత సంవత్సరం కంటే రెట్టింపు ఫలితాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సంస్థను ప్రాంతీయ స్థాయి మాత్రమే కాకుండా రాష్ట్ర స్థాయిలో అగ్రశ్రేణి విద్యాసంస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. నిన్నటి ప్రకటించిన ఫలితాలలో:వరుణ్ సందేశ్ -- 99.93,మహమ్మద్ ఫైజాన్ -- 99.81,ఎం. వెంకట కార్తిక్ రెడ్డి -- 99.53,వై. వెంకట ప్రణీత్ రెడ్డి -- 99.37,వై. కృష్ణ చైతన్య రెడ్డి -- 99.29,ఆర్. శ్యాంసుందర్ రెడ్డి-- 99.29పర్సంటైల్సాధించారు. అలాగే 99 పర్సంటైల్స్ పైగా 6 మంది విద్యార్థులు,98 పర్సంటైల్స్ పైగా 14 మంది విద్యార్థులు, 95 పర్సంటైల్స్ పైగా 24 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 50 మందికి పైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించారు. చైర్ పర్సన్ బీరం సరస్వతమ్మ మాట్లాడుతూ, ఇక్కడ చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయి పరీక్షలలో రాణించడం ఆనందదాయకమని, వీరిని ఈ స్థాయికి తీసుకువచ్చిన అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్ బీరం స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ, బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ప్రారంభించిన ఐఐటీ ఫౌండేషన్ బ్యాచ్ విద్యార్థులు ఈ ఫలితాలలో ఉత్తమంగా రాణించడం, పాఠశాలలో జరుగుతున్న నాణ్యమైన బోధనకు నిదర్శనమని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ హేమచంద్ర మాట్లాడుతూ, కళాశాల ప్రారంభం నుంచే అత్యుత్తమ బోధన, సమగ్రమైన షెడ్యూల్స్, ప్రతి విద్యార్థి ప్రగతిపై నిరంతర విశ్లేషణ మా విజయానికి ప్రధాన కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ భాస్కర్ రెడ్డి, బషీర్, శ్రీనివాసులు రెడ్డి స్కూల్ ప్రిన్సిపల్ శ్వేత అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు సర్వే విధుల నుండి మినహాయింపు ఇవ్వాలి

----- సీఐటీయూ



**హోళగుంద, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి న్యూస్ –** జనాభా గణన, కుల గణన మరియు బీఎల్ఓ విధులకు హాజరుకావాలంటూ అంగన్వాడీ కార్యకర్తలపై ఒత్తిడి తీసుకురావద్దని, ఆ విధులనుండి వారికి తక్షణమే మినహాయింపు ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి నాగరాజు మరియు అంగన్వాడీ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మికి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంగన్వాడీలకు ఇప్పటికే పనిభారం ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం, వారి హాజరు పర్యవేక్షించడం వంటి విధులతోనే సమయం సరిపోతోందని పేర్కొన్నారు. అన్ని సర్వేలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లలో ఆ యాప్‌లు పని చేయడం లేదని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తమ వల్ల సాధ్యం కాదని మొరపెట్టుకుంటున్నా,అధికారులు భారం వేయడం చేయడం సరికాదన్నారు. అదనపు బాధ్యతల నుంచి తమను తప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు లక్ష్మి, సరస్వతి, రామంజినమ్మ, రంగమ్మ, ప్రమీల, శారద, మంజమ్మ, దుర్గమ్మ, ఖాజాబి, జలగంగమ్మ, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో వినతి పత్రంలో స్వీకరిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ జవహర్



**ఏప్రిల్ 21 అనంతపురం ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం అన్ని షెడ్యూల్ కులముల సంఘాల నాయకులు మరియు ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ కెఎస్.జవహర్ ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు బిక్షం మేకల, డాక్టర్ ప్రకంటి గౌతమ్ రాజు, రామాంజినమ్మ, రాష్ట్ర షెడ్యూల్ కులముల కమీషన్ ఉప సంచాలకులు బి.జీవపుత్ర కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, అనంత పురం ఆర్డీఓ కేశవనాయుడు, సోషల్ వెల్ఫేర్ జేడి ఖుష్బూ కొఠారి, తదితరులు పాల్గొన్నారు.

## నందలూరు బస్టాండ్ లో చలివేంద్రం ప్రారంభం



**నందలూరు ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** నందలూరు మండల కేంద్రంలోని జనసేన నాయకుడు కొట్టే భవ్య హర్షిణి స్టోర్ యాజమాని కొట్టే శ్రీహరి ఈరోజు మంచినీటి మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగ మజ్జిగ బాటిళ్ళు అందజేశారు,ఈ చలివేంద్రన్ని సీనియర్ టీడీపీ నాయకులు మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మన్ యెద్దల సుబ్బరాయుడు గారు ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రమైన తీవ్రత వల్ల ప్రయణికులు,ప్రజలు,బాటసారుల దాహార్తిని దృష్టిలో వుంచుకొని జనసేన నాయకుడు కొట్టే శ్రీహరి నందలూరు పంచాయతి, నాగిరెడ్డి పల్లె పంచాయితీ మధ్యలో అందరికి ఉపయోగపడే విధంగా నందలూరు బస్టాండ్ నడిబొడ్డున మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చెయ్యడంతో అభినందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందలూరు మాజీ సర్పంచ్ మోడపోతుల రాము,నాగిరెడ్డి పల్లె మాజీ జంబు సూర్యనారాయణ,మూరి కాంప్లెక్స్ ఓనర్ మూరి బద్దిరెడ్డి ఎన్డీఏ కూటమి నాయకులు గంధం గంగధర్,పాటూరు రమేష్,అనిమల రామచంద్రయ్య,నారపుశెట్టి శివ,ఆకుల చలపతి,పన్నా రామయ్య,ఉప్పుశెట్టి రెడ్డెయ్య,జిగిలి ఓబులేస్,మాజీ ఎంపీటీసీ పసుపులేటి సుబ్రమణ్యం,మన్నూరు సింగిల్ విండో డైరెక్టర్ బండారు రెడ్డి శేఖర్,హోటల్ శివ,ప్రసాద్, పూల శివ,పల్లె నాగయ్య,గౌస్ బీగ్, తోట సుబ్బయ్యా,అక్కిశెట్టి రెడ్డేయ్య(రాధ),అనిమల రాము,షేక్ మహబూబ్,మాజి ఉపసర్పంచ్ ఇబ్బు,పాలగిరి అరుణ్,జంగిటి రత్నం,యెద్దల నరసింహ,గాదెరాజు మల్లికార్జున రాజు,నాగ ప్రసాద్, నార్నె హరిబాబు,భాస్కర్,అమీర్, స్థానిక వ్యాపారులు,మారెమ్ బాలు,నాగేశ్వరరావు, స్టూడియో మణి కుమార్,రాజేష్,డ్రైవింగ్ భాషా,హరి,కుల్దీప్,నందలూరు మండల ప్రజలు భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి నేడు అందుబాటులో ఉంటారు



**నంద్యాల ఎప్రిల్ = 21 ప్రజాజ్యోతి** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీమతి. డాక్టర్ బైరెడ్డి శబరి నేడు నెల 22 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం వరకు నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గారి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించనున్నారు. నంద్యాల పాత్రికేయ మిత్రులు, ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు నంద్యాలలలో జరిగే ఎంపీ శ్రీమతి డాక్టర్ బైరెడ్డి శబరి గారి కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆమె తెలియజేశారు

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ విద్యార్థులకు ఘన వీడ్కోలు,కోర్స్ కంప్లీట్ సర్టిఫికెట్ల ప్రధానం



**ప్రతిభావంతులకు గోల్డ్ మెడల్స్**

**రాయచోటి ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ చివరి సంవత్సరం విద్యార్థులకు మంగళవారం నాడు కోర్స్ కంప్లీట్ సర్టిఫికెట్ ప్రధానం మరియు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ మాట్లాడుతూ, ప్రస్తుతం కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, సివిల్ మరియు మెకానికల్ రంగాలలో విస్తృతంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఆల్ ఇండియా రేడియో, రైల్వే శాఖ, హెచ్ఏఎల్, ఎన్టీపీసీ, ఆయిల్ ఇండియా కార్పొరేషన్ వంటి సంస్థలతో పాటు డ్రోన్ మరియు మానవరహిత విమాన రంగాలలో జరుగుతున్న పరిశోధనలు భవిష్యత్తులో మరింత ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయని వివరించారు.అలాగే సాఫ్ట్‌వేర్ రంగంలో మిషన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలలో నైపుణ్యం సాధించిన విద్యార్థులకు అధిక డిమాండ్ ఉందని పేర్కొన్నారు. టెక్నాలజీపై నిరంతరం అవగాహన పెంపొందించుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ, ప్రస్తుతం మెకానికల్ మరియు సివిల్ రంగాలలో నైపుణ్యం కలిగిన అభ్యర్థుల కొరత ఎక్కువగా ఉందని, ఈ విభాగాల విద్యార్థులు సులభంగా ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు ఆలుమ్ని అసోసియేషన్‌లో సభ్యులై జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకత్వం అందిస్తూ కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒకరికొకరు వీడ్కోలు పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు.ఈ సందర్భంగా అకాడమిక్ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం చేశారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఎం. హరిణి, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో బి. సుమంత్ నాయక్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో ఎన్. ఇరగమ్మ, సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో డి. యశోద ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కే. చంద్రశేఖర్, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఈ.రాధాకృష్ణ సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. సుబాహన్, మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కె. ఇంతియాజ్, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ ఏ. నరేష్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి మరియు పాలిటెక్నిక్ ఇంచార్జ్ వి. ప్రతాప్ రావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. శ్రావణ్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి యం.సౌజన్య, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ. కరుణాకర్, బేసిక్ సైన్స్ అండ్ హిమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర అధ్యాపకులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాతపట్నం చెక్‌పోస్ట్ వద్ద శక్తి టీం అవగాహన కార్యక్రమం

**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్.పాతపట్నం మండలంలోని ఆంధ్ర--ఒడిశా సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద టెక్కలి సబ్‌డివిజన్ శక్తి టీం ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీజీపీ కార్యాలయం మంగళగిరి మార్గదర్శకాలు, జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, రోడ్డు ప్రమాదాల సమయంలో ఎదురయ్యే అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, పోలీస్ హెల్ప్‌లైన్ సేవలను ఎలా వినియోగించుకోవాలి అనే విషయాలపై ప్రజలకు వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగం, వాహనం నడిపే ప్రతి ఒక్కరూ లైసెన్స్ వెంట ఉంచుకోవాల్సిన బాధ్యత గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా, మైనర్లు వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే ప్రాణాపాయ పరిస్థితులు, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల వచ్చే ప్రమాదాలపై ప్రజలకు స్పష్టంగా వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు --- నేషనల్ హైవే 1033, పోలీస్ 112, మహిళల కోసం 181, 1091 --- గురించి తెలియజేశారు.సైబర్ మోసాల నివారణకు 1930 హెల్ప్‌లైన్ ప్రాముఖ్యత, మాదకద్రవ్యాల నివారణకు 1972, బాల్య వివాహాలు మరియు బాల కార్మికుల సమస్యలపై 1098 నంబర్ల వినియోగం గురించి విద్యార్థులు, ప్రజలు, వాహనదారులకు అవగాహన కల్పించారు. అలాగే, వేధింపులు, గృహహింస, పాక్సో కేసులపై కూడా చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో టెక్కలి హెడ్ కానిస్టేబుల్ ఎం.




గిరిధర్, కోటబొమ్మలి హెడ్ కానిస్టేబుల్ డి. శ్రీనివాసరావు, ఉమెన్ కానిస్టేబుల్ కే. చామంతి, చెక్‌పోస్ట్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎం. శ్యామలరావు, కానిస్టేబుల్ శశిభూషణరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

# తోట ను గోపాలపురం నుండి రాజానగరానికి మార్చడానికి గల ఆంతర్యం ఏమిటో?



**తాళ్లపూడి, ఏప్రియల్ 21, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ ను గోపాలపురం పరిశీలకునిగా నియమించడం వెను వెంటనే అక్కడ నుండి రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకులుగా మార్చడం పట్ల తోట రామకృష్ణ కు పార్టీలో పెద్దగా గుర్తింపు లేనట్లుగా తెలుస్తోందని నియోజకవర్గ వైకాపా (సొంత) పార్టీ నాయకులే మాట్లాడుకోవడం విశేషం. వైసీపీ పార్టీలో ఎన్నో సంవత్సరాలుగా పార్టీలో ఉన్న అతనికి తగిన గుర్తింపు లేకపోవడమే ప్రధాన కారణం అన్నది ఒక వాదన, గతంలో పార్టీ పెద్దల ముందు సొంత పార్టీ నాయకులే ఆయన మీద చేయి చేసుకోవడమే ఒక నిదర్శనం అని చెప్పుకోవచ్చుట, కొవ్వూరు నియోజకవర్గంలో తానేటి వనిత హోం మంత్రిగా ఉన్నప్పుడు కొద్దికాలం తోట తన హవా చలాయించుకున్న ఆ మంత్రినే టార్గెట్ చేసే విధంగా ఆయన మాటలు అప్పట్లో వాట్సాప్ గ్రూపులో హల్చల్ చేశాయి. వైకాపా అధిష్టానం గోపాలపురం నియోజకవర్గం పరిశీలకునిగా తోట ను నియమించినప్పటికీ అతని వైఖరి కారణంగా మాజీ హోం మంత్రి తానేటి వనిత గోపాలపురం నియోజకవర్గంలో అడుగు పెట్టకుండానే తోట ను రాజానగరం నియోజకవర్గానికి తరిమినట్లు తెలుస్తోంది. ఇక్కడ వరకు బాగానే ఉంది కానీ రాజానగరం నియోజకవర్గంలో జక్కంపూడి రాజా, గణేష్ ల ముందు సరైన నడవడిక లేకపోతే తోట రామకృష్ణ రాజకీయ మనుగడ కష్టతరమే అని రాజకీయ విశ్లేషకులు మాట్లాడుకుంటున్నారు. ఇటు పెద్దేవం గ్రామంలో కూడా ప్రజలకు ఎన్నో సేవలు చేస్తానని ఏ ఒక్కటి చెయ్యలేదు సరిగదా గ్రామంలో కూడా తన నోటి దురుసు తో సొంత పార్టీ మనుషులనే దూరం చేసుకున్నాడని గ్రామస్తులు మాట్లాడుకోవడం విశేషం. ఇప్పటికైనా దుందుడుకు ప్రవర్తన మానుకుని రాజకీయా నాయకుడిగా ప్రజలకు తానేమి చేయాలనుకుంటున్నాడో స్పష్టతనిస్తూ మెలగాలని సీనియర్ రాజకీయ విశ్లేషకులు ఇప్పటికే సలహాలు ఇస్తున్నారట.

# ఎల్‌నినో కరువును ఎదుర్కొందాం

### మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్

### రైతులకు 'ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్' పై అవగాహన





**హోళగుంద,ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి న్యూస్ -** ఈ ఏడాది పొంచి ఉన్న 'ఎల్ నినో' కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రైతులను ఏ విధంగా సంసిద్ధం చేయాలనే అంశంపై మండల పరిధిలోని చిన్నహ్యాట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ అధ్యక్షతన మండలంలోని రైతు సేవా కేంద్రం సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఖరీఫ్-2026 సీజన్ సన్నాహకాల్లో భాగంగా మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ముంచుకొస్తున్న కరువు ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (గ్రావీణూ) విధానం రైతులకు ఒక వరంలా మారుతుందని అధికారులు తెలిపారు. తొలకరి వర్షాలు పడకముందే, భూమిలోని తేమను కాపాడుకుంటూ ఎండల తీవ్రత నుండి నేలను రక్షించుకోవడానికి ఈ పద్ధతి ఎంతో ఉపయోగపడుతుందనీ ఏ ఓ తెలియజేశారు.. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతిలో నూనె గింజలు, గడ్డి జాతులు, తీగ జాతులు, ఆకుకూరలు, కూరగాయలు మరియు పప్పు దినుసులతో కూడిన 32 రకాల విత్తనాలను కలిపి (సుమారు 25 కిలోలు) సాగు చేస్తారని,ఇలా సాగు చేయడం వల్ల భూమిలో సహజ సిద్ధంగా నత్రజని, కార్బన్ పదార్థాలు వృద్ధి చెంది నేల అత్యంత సారవంతంగా మారుతుందన్నారు. భూమిలో తేమ త్వరగా ఆవిరి కాకుండా ఈ పద్ధతి కాపాడుతుందన్నారు. అదేవిధంగా పంటల మధ్య అనవసరపు కలుపు మొక్కల పెరుగుదలను తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషించడంతోపాటు నేలలోని మేలు చేసే సూక్ష్మజీవులను కాపాడుతూ భూసారాన్ని పెంచుతుందన్నారు.శిక్షణలో భాగంగా చిన్నహ్యాట గ్రామంలో పి ఎం డి ఎస్ తయారీ విధానాన్ని మరియు దాని వినియోగాన్ని రైతు సేవ కేంద్రం సిబ్బందికి ప్రత్యక్షంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ఆర్.ఎస్.కె ల సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లయిస్ హమాలీలకు తక్షణమే జీతాలు చెల్లించాలి

**జీతాలు చెల్లించడంలో ఆలస్యాన్ని నిరసిస్తూ హమాలీల ఒక్క రోజు వర్క్ బంద్ ను విజయవంతం చేద్దాం**

**సాంబశివ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి**




**మదనపల్లె ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లో లోడింగ్ అన్ లోడింగ్ చేస్తున్న హమాలీలకు మార్చి నెల జీతాలు ఈ రోజు (ఏప్రిల్ 21) వరకు చెల్లించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు మంగళవారం వాయల్పాడు సివిల్ సప్లయిస్ పాయింట్ వద్ద హమాలీలతో నిరసన తెలిపారు ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ప్రతి నెల జీతాలు ఆలస్యంగా చెల్లించడం వల్ల హమాలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కుటుంబ పోషణ, పిల్లల విద్య, వైద్య ఖర్చులు , డ్వాక్రా రుణాలను చెల్లింపులు వంటి ప్రాథమిక అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.పని చేసిన వారికి సకాలంలో జీతం చెల్లించడం ప్రభుత్వ బాధ్యత. అయితే సివిల్ సప్లయిస్ విభాగంలో లోడింగ్/అన్ లోడింగ్ హమాలీలకు జీతాలు నిరంతరం ఆలస్యంగా చెల్లించడం అనేది అన్యాయమే కాకుండా కార్మిక హక్కుల ఉల్లంఘన అన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి మార్చి నెల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలనిఇకపై ప్రతి నెల జీతాలను మొదటి వారంలోనే సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలి హమాలీల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి.లేకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీలతో కలిసి ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తోపు కృష్ణప్ప, సీపీఐ జిల్లా సమితి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,హమాలీలు నాగరాజు సురేష్ బాబు,రెడ్డప్ప దేవరాజు, శివయ్య, వినోద్ కుమార్, రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# పోతులూరు గ్రామంలో మురళిరాజు గారు పర్యటన



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** నిరుపేద కుటుంబాల అండ గా నిలుస్తున్న మురళిరాజు మాది దేవుడు గారిని పలకరించిన మురళిరాజు ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామంలో మాది దేవుడు ఇటీవల కాలంలో రెండుకిడ్నిలు పాడైపోయాయి ఆరోగ్యం బాగోలేని కారణంగా దేవుడు గారిని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి ౹5000 రూపాయిలు ఆర్థిక సాయం అందచేసి ఆ నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించిన ౹ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులుడ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో పోతులూరు సర్పంచ్ బోండి రాంబాబు శెట్టి సత్యనారాయణ కోలా అప్పారావు ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు పంచాది రామ్మూర్తి (చంటిబాబు) తలారి రాజుబాబు ,రేఖ కృష్ణ నాగులపల్లి వీరబాబు మాకవరపు రాజబాబు రేఖ బాబురావు చెక్కపల్లి బాబ్జి ,టేకి రాజుబాబు,పోటూరి శ్రీను చిన్నశీ ముసిలి మాది నూకరాజు ,సీకోలు ప్రసాద్ మాది సూర్యకుమార్ ,మాది రాంబాబు బోండి కృష్ణ ,బోండి సుమంత్,,పలివెల రామ్మోహన్ మాది నాగేశ్వరరావు ,కోలా తాతబాబు ,బొల్లు నాగేశ్వరరావు ,జువ్వల దొరబాబు ,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారుద

# ఫేస్ యాప్ వల్ల ఇబ్బందులు పడుతున్నఉపాధి హామీ కార్మికులు..

**సిపిఐ మండల కార్యదర్శి శివయ్య**



**బనగానపల్లె ఎప్రిల్ = 21 ప్రజాజ్యోతి ప్రతినిధి** బనగానపల్లె నియోజకవర్గం మీరాపురం పంచాయతీ లో ఉపాధి హామీ కార్మికులతో కలిసి సిపిఐ మండల కార్యదర్శి శివయ్య పరిశీలించడం జరిగింది ఫేస్ యాప్ వల్ల అక్కడే గంట టైం వృధా అవుతుంది నెట్ వర్క్ లేనందున పేర్లు తీసుకోవడం లేదని ఉపాధి కార్మికులు గంటలుగంటలు వేచి ఉండాల్సివస్తుంది కావున పాత పద్ధతిలో ఉండాలని వారు కోరుతున్నారు గతంలో పనిముట్లకు నీళ్లకు చలువ పందిళ్లకు కలిపి ఉపాధి హామీ కార్మికునికి అకౌంట్లో జమ అయ్యేది కానీ ఇప్పుడు ఆ సదుపాయాలు ఏమీ లేవని అంటున్నారు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అలాగే కొనసాగించాలని ఏదైతే గతంలో ఉపాధి హామీ పథకానికి కేంద్రం ఇచ్చే నిధులు 90% ఇవ్వాలని రాష్ట్రాలపై భారం మోపద్దని ఉపాధి హామీ కార్మికులకు సకాలంలో డబ్బులు చెల్లించాలని వారన్నారు ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అధికారులు ఏపీవో వెంకటరమణ ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య అధ్యక్షురాలు ఏలేశ్వరమ్మ మేటిలు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడి కె ఆర్ కె రాము కుటుంబాన్ని పరామర్శించిన భూమా అఖిలప్రియ.........



**చాగలమర్రి , ఏప్రిల్ 21( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు భూమా కుటుంబ అనుచరుడు కె ఆర్ కె రాము ఇటీవల మృతి చెందడం జరిగింది. చనిపోయిన సమయానికి అందుబాటులో లేకపోవడంతో సోమవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చాగలమర్రికి చేరుకొని కె ఆర్ కె రామ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎంఎల్ఎ భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఎల్లవేళలా భూమా కుటుంబం అండగా ఉంటుందని కె ఆర్ కె రవి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈమె వెంట అన్సర్ భాష ముల్లా అజీమ్ మాబులాల్ మౌలాలి, సయ్యద్ బషీర్ నాగుర్ బాషా తదితరులు ఉన్నారు.

## మహానాడు స్థలాన్ని అధికారులతో సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న "మహానాడు" కొరకు పరిశీలించిన ప్రాంగణాన్ని రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఆదేశాల మేరకు ఈరోజు శ్రీకాకుళం జిల్లా,పైడి భీమవరంలో అధికారులతో కలిసి మహానాడు వేదిక ప్రాంగణాన్ని సర్వే చేయించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు పూర్వపు విద్యార్థి ఔదార్యం

**మూడు లక్షల విలువ చేసే 30 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించిన చక్రం సంస్థల అధినేత షబ్బీర్**

**తాను చదివిన పాఠశాలకు సేవ చేయడం అదృష్టం**

**చక్రం సంస్థల అధినేత షబ్బీర్ అహ్మద్**



**చాగలమర్రి, ఏప్రిల్ 21( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థి, చక్రం బీడీ అధినేత ముల్లా షబ్బీర్ అహమ్మద్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తాను విద్యను అభ్యసించిన పాఠశాలలో రూ 3 లక్షల విలువ చేసే 30 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవయ్య, దాత ముల్లా షబ్బీర్ అహ్మద్ లు వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ తను చదివిన పాఠశాలకు ఇలా సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తనకెంతో ఆత్మసంతృప్తి నిచ్చిందన్నారు. అనంతరం హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం పూర్వపు విద్యార్థైన దాత షబ్బీర్ అహ్మద్ ను ఘనంగా సన్మానించారు. కాగా పాఠశాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, గతంలో కూడా పాఠశాలకు ప్రహరీ గేటును ఏర్పాటు చేసిన షబ్బీర్ అహ్మద్ సేవా గుణాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముల్లా రఫి, ముల్లా షఫి, చాంద్‌బాష, సీనియర్ ఉపాధ్యాయులు ఐడికే శాస్త్రి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో తీవ్ర మంచినీటి సమస్యను పరిష్కరించాలి

**వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య**

**ఎంపీడీఓకు సీపీఎం నేతల మెమోరాండం**



**కూనవరం, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలంలోని గిరిజన గ్రామాల్లో తీవ్రంగా నెలకొన్న మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం పార్టీ ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. మంచినీటి సదుపాయాల కల్పనకు మండల పరిషత్ నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీటీసీలు ఎంపీడీఓకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య మాట్లాడుతూ తమ ఎంపీటీసీ పరిధిలోని పలు గ్రామాల్లో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొన్నదని తెలిపారు. రేగులపాడు సెగ్మెంట్‌లో రాయిగూడెం, అభిచర్ల గ్రామాలు, పెద్దార్కూరు సెగ్మెంట్‌లో ముల్లూరు, రేపాక గ్రామాలు, చుచిరేవులగూడెం సెగ్మెంట్‌లో పల్లూరు,అయ్యవారిగూడెం గ్రామాల్లో మంచినీటి సదుపాయం లేక ప్రజలు పర్లాంగుల దూరం వెళ్లి నీళ్లు మోసుకురావాల్సిన పరిస్థితి ఉందన్నారు. రోజువారీ కూలీలుగా జీవనం సాగించే గిరిజనులు పనులతో పాటు నీటి కోసం బిందెలతో దూర ప్రాంతాలకు వెళ్లడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే చర్యలు తీసుకుని తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీటీసీలు కారం జయసుధ, ధర్ముల అమ్మోజి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, పాయం సీతారామయ్య, మండల కమిటీ సభ్యులు పాయం సత్యనారాయణ, తాళ్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## త్రాగడానికి గుక్కెడు నిల్లు ఇవండ్డి మంత్రి గారు



**కోవెలకుంట్ల ఎప్రిల్ = 21 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీ గత కొద్ది రోజుల నుండి నీటి సమస్య భయంకరంగా ఉంది అందుబాటులో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ పాత పడిపోవడంతో మైంటైన్షన్ సరిగ్గా లేక నెలకు ఒక్కసారి వాటర్ రావడం జరుగుతుంది వచ్చిన వాటర్ కూడా సరిగ్గాలి లేకపోవడంతో కాలనీ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు ఈ ప్రజల సమస్యను గుర్తించి వాటర్ ప్లాంటుకు మరమతులు చేపించాలని కాలనీ ప్రజలంతా లిగౌరవనీయులు బీసీ జనార్దన్ రెడ్డి సార్ గారిని కోరుతున్నారు

## లిఇంటర్ విద్యార్థులకు ఫెయిల్ అయినా ఇంప్రూవ్మెంట్‌కు ఛాన్స్...!

**విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ**

**హోళగుంద, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి న్యూస్ –** ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అద్భుతమైన అవకాశాన్ని కల్పించిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె. ప్రవీణ తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ,ఇంటర్ మొదటి మరియు రెండవ సంవత్సరం విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన నిబంధనల వివరాలను వెల్లడించారు.మొదటి సంవత్సరం విద్యార్థులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టుల్లో ఫెయిల్ అయినప్పటికీ, వారు ఫెయిల్ అయిన సబ్జెక్టులతో పాటు.. తాము పాసైన సబ్జెక్టుల్లో కూడా మార్కులు పెంచుకోవడానికి ఇంప్రూవ్మెంట్ పరీక్షలు రాసుకోవచ్చని తెలిపారు.ఇదే తరహాలో రెండో సంవత్సరం విద్యార్థులు కూడా తాము ఫెయిల్ అయిన సబ్జెక్టులను రాసుకుంటూనే, పాసైన సబ్జెక్టులలో ఇంప్రూవ్మెంట్ పరీక్షలకు హాజరయ్యే వెసులుబాటు కల్పించబడిందన్నారు.మార్చి (వార్షిక పరీక్షలు) మరియు మే (అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ) పరీక్షల్లో.. ఏ పరీక్షలో ఎక్కువ మార్కులు వస్తే వాటినే ఫైనల్ మార్కులుగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని వివరించారు.విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా, ప్రభుత్వం కల్పించిన ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మెరుగైన ఫలితాలు సాధించాలని ప్రిన్సిపల్ ప్రవీణ కోరారు.

## నేడు మానవతా ఆధ్వర్యంలో శాంతి ర్యాలీని జయప్రదం చేయండి.

**: ప్రజా జ్యోతి, చెన్నూరు, ఏప్రిల్ 21** బుధవారం 22వ తేదీన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చెన్నూరు గ్రామంలోని శ్రీ సీతారామ నామ సంకీర్తన క్షేత్రం ఆలయం బస్టాండ్ వరకు నిర్వహిస్తున్న శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని మానవతా సేవా సంస్థ మండల అధ్యక్షుడు లేవాకు వెంకటసుబ్బారెడ్డి తెలిపారు' ఈ ర్యాలీ ఉదయం 7:30 నుంచి 10 గంటల వరకు జరుగుతుందని ఆయన వివరించారు. కావున మానవ సేవ సభ్యులు, అభిమానులు,, ఆత్మీయ శ్రేయోభిలాషులు, ఈ ర్యాలీలో పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన కోరారు, ఇటువంటి నిర్వహణ తో ప్రజలకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థల మొన్న కూడా పెరుగుతుందని, సేవ భావంతో కూడుకున్నదని వాటి కార్యక్రమం లను ప్రజలులేకి తీసుకెళ్లడమే సమస్త లక్ష్యంగా భావిస్తున్నాను దాని పేర్కొన్నారు

## అక్షర కిరీటం.. సుమశ్రీకి 'కవిమిత్ర' పట్టం

**సాహితీ వనంలో విరిసిన గన్నవరం 'సుమం'..**

**పెనుగొండలో ఘన సన్మానం**



**ఎటపాక, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** సాహిత్య క్షేత్రంలో తన కలంతో ప్రత్యేక గుర్తింపు పొందుతున్న యువ కవయిత్రి ఏసుపాక సుమశ్రీ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. అక్షరాన్ని ఆయుధంగా తీసుకుని సాగిస్తున్న ఆమె సాహిత్య ప్రయాణాన్ని గుర్తిస్తూ అంతర్జాతీయ వేదికపై 'అక్షర కవిమిత్ర' పురస్కారంతో ఘనంగా సత్కరించారు. అట్టహాసంగా సాహితీ వైభవోత్సవాలు శ్రీ కళావేదిక, సవ్యసాచి గ్రూప్స్, చైతన్య సారస్వత పరిషత్, ఆస్కా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి జిల్లా వాసవి పెనుగొండలో నిర్వహించిన 166వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం కన్నులపండువగా జరిగింది. ఈ వేడుకల్లో సుమశ్రీ తన కవితా ప్రతిభతో ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు.ప్రముఖుల చేతుల మీదుగా పురస్కార ప్రదానం శ్రీ కళావేదిక సీఈవో కళారత్న డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం తదితర ప్రముఖులు సుమశ్రీని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేసి ఆమె సాహిత్య సేవలను కొనియాడారు. వందమందికి స్ఫూర్తి.. ఈ అక్షర కీర్తి! "సుమశ్రీ కలానికి పదును ఉంది. ఆమె రాసే ప్రతి అక్షరం సమాజానికి సందేశాన్ని అందిస్తుంది. ఆమెను చూసి మరెందరో యువ కవయిత్రులు ముందుకు రావాలి" అని నిర్వాహకులు ఆకాంక్షించారు. పోలవరం జిల్లా ఎటపాక మండలం గన్నవరం వంటి మారుమూల గ్రామం నుంచి జాతీయ స్థాయి వేదికపై సత్తా చాటిన సుమశ్రీ విజయాన్ని చూసి స్థానికులు, సాహితీ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నాలుగేళ్ళనిరీక్షణకు!.. కూటమిప్రభుత్వంతో సాకారం!..

**జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి!..**

**తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..**

**జనసేనపార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**



**వి.ఆర్.పురం,ఏప్రిల్21(ప్రజాజ్యోతి ప్రతినిధి)**అన్నవరం వంతెన కొట్టుకుపోయి సుమారు నాలుగేళ్ళు,ఈనాలుగేళ్ళ నిరీక్షణకు కూటమిప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడం,రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిర్యాల శిరీషాదేవి,పట్టుబట్టి వంతెననిర్మాణానికి నిధులు మంజూరు చేయించిందని,కూటమి నాయకులు జడ్పీ.టి.సి, వాళ్ళ రంగారెడ్డి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, జనసేనపార్టీ నాయకులు ములకాల సాయికృష్ణ,వివరించారు మంగళవారం శాసన సభ్యురాలు మిర్యాల శిరీషాదేవి,ఆదేశాల మేరకు అన్నవరంవాగు దగ్గరకు వెళ్లి వంతెననిర్మాణపనులను పరిశీలించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి వంతెన నిర్మాణంచేయడం ఒక్కకూటమి ప్రభుత్వానికే సాధ్యమని వారన్నారు.ప్రతీహామీని తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగాఉందని గుర్తుచేశారు.నాణ్యత పాటించాలని అనుకున్న సమయానికి పూర్తిచేయాలని కోరారు.ఈవంతెన పరిశీలించిన వారిలో మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం ఇంచార్జి బీరక సూర్య ప్రకాష్ రావు,ఎస్.టి సెల్ నాయకులు సవలం రాజేంద్రప్రసాద్,వడ్డిగూడెం శివాలయ చైర్మన్ ముత్యాల ఆదినారాయణ,సీనియర్ నాయకులు కోట్ల బాలయ్య, కోట్ల శ్రీను,ముత్యాల రాంబాబు, జనసేనపార్టీ కార్యదర్శి బాగుల అంజన్ రావు,ఎమ్మార్పీఎస్ నాయకులు మోదుగు వెంకన్న,బింగి విష్ణుమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నంలో మాజీ సైనికుల చలివేంద్రం మజ్జిగ పంపిణీ.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-**యం. నరేష్.పాతపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సమీపంలో విశ్రాంత సైనికులు సామాజిక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి, ప్రయాణికులు మరియు వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేశారు.వేసవి తీవ్రత కారణంగా ఇబ్బందులు పడుతున్న పాదచారులు, వాహనదారులకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల సేవా సంఘం అధ్యక్షుడు టి.రామారావు, ఉపాధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి త్రినాధ్‌తో పాటు పలువురు విశ్రాంత సైనికులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌పై ఆకస్మిక తనిఖీ అధికారులు సంతృప్తి.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండల కేంద్రంలోని అన్నా క్యాంటీన్‌ను తహసిల్దార్ నందిగాం ప్రసాదరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హెచ్.వి. రమణ మూర్తి ఆకస్మికంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఐదు రూపాయలకు అందిస్తున్న భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు. అన్నం, పప్పు, కూరలు, పెరుగు, పచ్చళ్లన్నీ రుచికరంగా నాణ్యంగా ఉన్నాయని, తానే స్వయంగా భోజనం చేసి చూసిన తరువాత పూర్తి సంతృప్తి పొందినట్లు పేర్కొన్నారు. పేద ప్రజలకు ఇంత తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందడం ఆనందకరమని ఆయన అన్నారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి హెచ్.వి. రమణ మూర్తి మాట్లాడుతూ, క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయని తెలిపారు. వంట పాత్రలు, వడ్డించే పాత్రలు, భోజన ప్లేట్లు, శుభ్రపరిచే ప్రదేశం అన్నీ సక్రమంగా నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. క్యాంటీన్ సిబ్బంది పరిశుభ్రతను పాటిస్తూ, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతున్నారని తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో వీఆర్వోలు స్థానిక ప్రజలు, అన్నా క్యాంటీన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సాధికారత సంస్థ రైతులకు అవగాహన

**పర్యావరణ అనుకూల వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దాం.**



**హాలహర్వి ఏప్రిల్ 21ప్రజాజ్యోతి న్యూస్ :-** రైతు సాధికార సంస్థ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా వాతావరణ శాస్త్రవేత్తలు ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా కురుస్తా యని నిర్ధారించినందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో మొదటి రోజు హాలహర్వి మండల వ్యవసాయ అధికారి జిలాన్ భాష ఆధ్వర్యంలో ఎన్ ఎఫ్ యం టి విద్యాసాగర్ పర్యావరణ అనుకూల వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని పలురకాల పంటలు గురించి రైతులు ప్రకృతి వ్యవసాయం పద్ధతులలో వేయాలని పేర్కొన్నారు.ప్రి-మాన్సూన్ డ్రై సోయింగ్ అంటే రుతుపవనాల (వర్షాల) రాకకు ముందే, పొడి నేలలో విత్తనాలను చల్లే పద్ధతి. సాధారణంగా వేసవి కాలం చివరిలో (మే-జూన్ నెలల్లో) వర్షాలు పడటానికి కొద్ది రోజుల ముందు ఈ విత్తనాలు వేస్తారు.వర్షాల కోసం వేచి చూడకుండా, వేసవి చివరిలో పొడి పొలంలో విత్తనాలు చల్లి, తొలి వర్షాలకు పంటను పండించే సుస్థిర వ్యవసాయ పద్ధతులు అలాగే సాగుకు యోగ్యత లేని భూములను డ్రౌట్ ప్రూఫ్ మోడల్ అలాగే హాఫ్ మూన్ మోడల్ ద్వారా పంటలను సాగు చేయవచ్చు అని విరుపాపురం గ్రామంలో ముదుకయ్య, లోకయ్య అనే రైతుల పొలాల్లో గ్రామవ్యవసాయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించి. జీవ వనరుల కేంద్రం సందర్శించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విశేష స్పందన లభిస్తున్న దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ చలివేంద్రం.



**నంద్యాల. (సిరివెళ్ల) ప్రజాజ్యోతి ఎప్రిల్ = 21** నంద్యాల జిల్లా లో సిరివెళ్ల మండలం సిరివెళ్ల మెట్ట మీద దాదాపుగా సుమారు నెలరోజుల నుండి ప్రయాణికులు ఆటో కార్మికులు, హమాలి వర్కర్లు, తదితర ప్రజల దాహర్తిని తీరుస్తూ ఉన్నది. చలువ నీటి శుద్ధ జలాన్ని ప్రతిరోజు దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు అన్నెం నాగమల్లేశ్వరరెడ్డి చలివేంద్రానిఏర్పాటు చేసి ఉన్నారు. శుద్ధ జలం వల్ల ఎంతోమంది గొంతు తడుస్తున్నదని ప్రస్తుతం స్తుతిమించిన ఎండల కారణంగా అన్నం కంటే నీరు మిన్న అన్నట్లు పరిస్థితి ఎదురవుతున్నదని ప్రయాణికులు తెలియజేశారు. దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి శుద్ధ జల చలివేంద్రం నిర్విరామంగా దిగ్విజయంగా కొనసాగడం గొప్ప విషయమని ప్రయాణికులు అన్నారు. ఆర్టీసీ బస్సులు ఏసీలో ప్రయాణిస్తున్న కారులో ఉన్న ప్రయాణికులు ఆటో డ్రైవర్లు, ప్యాసింజర్లు, లారీ డ్రైవర్లు క్లీనర్లు, చిరు వ్యాపారులు, తదితరులకు ఈ చలివేంద్రం ఎంతగానో దోహదపడుతున్నదని వడదెబ్బ తగలకుండా అందుబాటులో చలువ నీటిని ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఏ. నాగమల్లేశ్వర రెడ్డికి మరియు దాన ధర్మా చారిటబుల్ ట్రస్టు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మీకు నచ్చిన ఆప్షన్ ఎన్నుకోవచ్చు!..







**తహసీల్దార్ సరస్వతీ!..**

**వి.ఆర్.పురం,ఏప్రిల్21(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మూడు ఆప్షన్లు ఇస్తున్నాం, మీకునచ్చిన ఆప్షన్ ఎన్నుకొనేఅవకాశం మీకేఇస్తున్నాం మీ అభీష్టం మేరకు నిర్ణయాలు ఉంటాయని తహసీల్దార్ సరస్వతీ వివరించారు.మంగళవారం వడ్డిగూడెం పంచాయతీ కార్యాలయంవద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సరస్వతీ, మాట్లాడుతూ, మూడు మూడు, ఆప్షన్లో ఉన్నాయి.వాటిలోఏదో ఒకటి ఎంచుకోవాలని సూచించారు. ఆప్షన్(1:- ఒకటి ప్రభుత్వమే ఇంటి స్థలంలో ఇల్లు కట్టి ఇచ్చేది.ఆప్షన్(2 రెండోది ప్రభుత్వం భూమిఇస్తే నిర్వాసితుడు ఇల్లు కట్టుకునేది.ఆప్షన్(3:- మూడవది ఇవిఏమీ అక్కర్లేదు డబ్బులు ఇస్తే ఎక్కడైనా ఇల్లు కట్టుకునేటట్టు. ఈ మూడు ఆప్షన్లను, ఈ గ్రామసభలో స్థానిక ప్రజలకు వివరించారు. నిర్వాసితులు మాకు ముందుగా ఇంటిస్థలాలు ఎక్కడ ఇచ్చేదిఅనేది డిసైడ్ కాలేదు.అది డిసైడ్ చేసిన తర్వాత ఆప్షన్ ఎంచుకుంటామని నిర్వాసితులు అధికారులకు విన్నవించారు.అలాగే మా వరరామచంద్రాపురం,వడ్డీగూడెం గ్రామాల్లో చాలామందికి స్ట్రక్చర్ వెలివేషన్ డబ్బులు ఇంకాపడలేదని మొత్తం క్లియర్ చేయాలని కోరారు.అలాగే స్ట్రక్చర్ వెలివేషన్ పత్రాలమీద పెన్నుతో రాసిఉన్నాయని కొట్టివేతలుఉన్నాయని దీనివల్ల స్ట్రక్చర్ వ్యాల్యూ వేసిన కొంతమందికి ఆగిపోయిందని, కొంత మందికి తగ్గించి ఇస్తామని ఇలాంటివి చెబుతున్నారని, అవిచేసింది అధికారులే కదా నిర్వాసిత ప్రజలు ప్రశ్నించారు?.కొట్టివేతలు అనేవి చేయలేదు కదా? దీనికి అధికారులు నిర్వాసితులను కించపరిచి మాట్లాడటం సరికాదని ఆవేదన వ్యక్తంచేశారు.మాభూములు, మాఇల్లు, అన్నీ సర్వం త్యాగంచేసి నిర్వాసితులైన మాకు అవమానంగా తూలనాడి మాట్లాడటం న్యాయంగా ఉందాని వారు ఆవేదన చెందారు.ఈ గ్రామసభ కార్యక్రమంలో నిర్వాసితులు తదితరులు హాజరయ్యారు.

## ఇంట్లో కుటుంబంకోసం ఒక్కసారిఆలోచనచేయండి!..

**హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేస్తే ప్రమాదస్థాయితీవ్రంగా ఉంటుంది!..**

**ఎస్సై ఎస్.డి సాధిక్!..**



**వి.ఆర్.పురం,ఏప్రిల్21 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**హెల్మెట్ లేకుండా బైక్ డ్రైవ్ చేస్తే,ప్రమాదస్థాయి తీవ్రంగా ఉంటుందని,ప్రతీఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఎస్సై ఎస్.డి సాధిక్,సూచించారు.మంగళవారం మీడియాకు నోట్ విడుదల చేశారు.బాధ్యత మరువద్దని,భద్రత ముఖ్య మని వివరించారు.హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి అంటూ సూచించారు.ఆలస్యంగా వెళ్లినా పర్వాలేదు,హద్దులుదాటొద్దని వివరించారు.

## ఆశ్రమ చిన్నారుల మధ్య అంబరాన్నంటిన సంబరాలు

**ముఖ్యమంత్రి జన్మదినం వేళ సేవా కార్యక్రమాల వెల్లువ**

**టీడీపీ నాయకురాలు పునుగుపాటి స్రవంతి సేవా కార్యక్రమం**



**ఎటపాక, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఎటపాక మండలంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు పునుగుపాటి స్రవంతి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. భద్రాచలం కహోల్ ట్రైబల్ అనాథ ఆశ్రమాన్ని సందర్శించిన ఆమె, అక్కడి చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. చిన్నారుల చిరునవ్వుల మధ్య.. ఆశ్రమ చిన్నారులతో కలిసి సరదాగా గడిపిన స్రవంతి, అనంతరం వారికి పండ్లు పంపిణీ చేశారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉంటూ, విద్యా రంగంలో రాణించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "చంద్రబాబు నాయుడు దూరదృష్టి, అకుంఠిత దీక్షతో రాష్ట్రం నేడు అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఆయన నిరంతర ప్రజాసేవ మనందరికీ స్ఫూర్తిదాయకం. ఆయన నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆశ్రమ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం పట్ల వారు తమ అభిమానాన్ని చాటుకుంటూ, రాష్ట్ర పురోభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు.

## మర్రిగూడెంలో 'జల్ పక్వాడ'కార్యక్రమం ఘనంగా నిర్వహణ

--జడ్పీ హైస్కూల్లో వ్యాసరచన పోటీలు, తల్లిదండ్రులతో సమావేశం.

--ఆరవ నుండి పదవ తరగతి వరకు చేరికలపై సమీక్ష.

--'బడి పిలుస్తుంది' కార్యక్రమంతో ప్రవేశాలపై అవగాహన.

--ప్రధానోపాధ్యాయులు యస్. వెంకట్రావు.







**కూనవరం ప్రజాజ్యోతి ఏప్రిల్ 21:**కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం 'జల్ పక్వాడ'లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడెంలో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా, విద్యా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులతో సమావేశం జరిగింది.సమావేశంలో రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి పొదుపు చర్యలపై విస్తృతంగా చర్చించారు. మంచినీటి, సాగునీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో భూగర్భ జలాల కొరతను నివారించేందుకు ఇంకుడు గుంతల ఏర్పాటు, చెరువుల పునరుద్ధరణ అవసరాన్ని అధికారులు వివరించారు. నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థుల చేరికపై సమీక్ష నిర్వహించారు. 'బడి పిలుస్తుంది' కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు సమీప ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, విద్యార్థులకు ఆరవ తరగతి ప్రవేశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాలకు స్థానికంగా మంచి స్పందన లభించింది. ఉపాధ్యాయులు రాధా, భవాని, అనిల్ కుమార్, సీత, శాంతి, కాళేశ్వరరావు, కామేశ్వరరావు రాజులు పాల్గొన్నారు. జల్ పక్వాడ' ప్రాధాన్యాన్ని వివరించారు. విద్యా కమిటీ చైర్మన్ విజయ్, తల్లిదండ్రులు కూడా హాజరయ్యారు.

## రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలి

**డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని.**




**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతీ యువకులకు అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకొచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు స్థానిక పోరుమామిళ్ల పట్టణంలో నిరుద్యోగ యువకులతో ఆర్ అండ్ బి బంగ్లా ఆవరణంలో యువకులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నారా లోకేష్ గారు పాదయాత్ర సందర్భంగా ఊరు వాడ తిరుగుతూ యువతీ యువకులకు అనేక హామీలు ఇచ్చి ఎన్నికలు అయిపోయిన తర్వాత ఇచ్చినటువంటి హామీలను మరిచారని వారు గుర్తు చేశారు. మేము అధికారంలో కొస్తే ప్రతి ఏటా మెగా డీఎస్సీ తో పాటు ఖాళీగా ఉన్న వివిధ శాఖలలో ఖాళీలను భర్తీ చేస్తామని జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నిరుద్యోగుల ఉద్యోగాలు వచ్చేంతవరకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తామని ఇలా అనేక హామీలు ఇవ్వడం జరిగిందన్నారు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను గాలికి వదిలేయడం జరిగిందన్నారు అలాగే రాష్ట్రంలో అన్ని శాఖలలో వివిధ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని ఇప్పుడు భర్తీ చేస్తారని వారురాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని లేకపోతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల డివైఎఫ్ఐ నాయకులు సుందరయ్య రత్నమయ్య బాలు మోహన్ పవన్ సుమంత్ సతీష్ చిన్న ప్రకాష్ అవినాష్ ప్రతీప్ దేవా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే కూటమి లక్ష్యం

**- కూటమి హయంలో శరవేగంగా జరుగుతున్న గ్రామాల అభివృద్ధి**

**- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**





**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :**గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ పరిధిలోని చిన్న లంకపేట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నెలబెట్టుకుందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా అధికారం చేపట్టగానే గ్రామాల రూపు రేఖలను మారుస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గ్రామాల్లో ప్రజల ఇబ్బందులను గుర్తించి సీసీ రోడ్లు ,డ్రైనేజీ ల నిర్మాణాలను చేపట్టి ప్రజా నాయకుడిగా చంద్రబాబు నిలిచారన్నారు. విజన్ ఉన్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం ఎలా ఉంటుందో నారా చంద్రబాబు నాయుడుని చూస్తే అర్థమవుతుందని తెలిపారు. అమరావతి నిర్మాణంతో రాష్ట్ర అభివృద్ధి శరవేగంగా సాగుతుందన్నారు. పంచాయతీల అభివృద్ధి లో వినూత్న మార్పులు తీసుకువచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ జనసేన నాయకులు రామారావు కెల్ల హేమంత్ కుమార్ పిన్నింటి సురేష్ ,మహేష్ వార్డు మెంబర్లు మహిళలు యువత పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ కు సన్మానం



**నందవరం, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రం లో నూతనంగా బాధ్యతలు స్వీకరిం చిన తహశీల్దార్ అబ్దుల్ వాహబ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ స్థానిక పాత్రికేయులు సోమన్న,ఉపేంద్ర రెడ్డి,నరసింహారెడ్డి, అరవింద్,ఎర్రన్న,రాజు,ఈరన్న, రుక్మాన్ లు పుష్ప గుచ్ఛం,శాలువతో సన్మానించడం జరిగింది. అలాగే రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవీంద్ర రెడ్డి ని సన్మానించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబా టులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## శ్రమదానముతో హెక్టాగూడ గ్రామస్తులు రహదారి నిర్మాణం.



**అనంతగిరి మండలం. ఏప్రిల్ 21. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామ రాజు జిల్లా.అనంతగిరి మండలం. ఎగువ శోభపంచాయతీ. హేక్టాగూడ గ్రామానికి కొత్తవలస గ్రామానికి మధ్యలో గేగడ్డ వాగు ఉండటంవల్ల రెండు గ్రామాల ప్రజలు రాకపోకల కొరకు కొద్దిసంవత్సరాల క్రితం ప్రభుత్వానిధులు తో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. అయితే హుదూత్ తుఫాను సంభవించిన సమయంలో వరద నీరు వల్ల బ్రిడ్జి పూర్తిగా కొట్టుకుపోయింది. అప్పటినుంచి హెక్టాగ్రామ ప్రజలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మధ్యలో గేడ్డ వాగు ఉండటంవల్ల వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు అనేకమార్లు అధికారులకు.ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేసినసమస్య పరిష్కారం కాకపోవడంతో విసుకు చెంది చివరకు గ్రామస్తులు మంగళవారం నాడు శ్రమదానముతో తాత్కలిక రహదారి నిర్మాణం చేశారు. నీరు ప్రవాహానికి బ్రిడ్జి కొట్టుకుపోయి సుమారు 12.సంవత్సరాలు అవుతుందని అప్పటి నుంచి నాన్న ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ధర్మన్న.రవి సూర్య.సుందర్ సురేఖ పద్మ.మితుల తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తే తెలిపారు. రహదారి నిర్మాణానికి మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి బాబి సహకరించారు

## భూ సమస్యలను పరిష్కరించే దిశగా రీ సర్వే తహసిల్దార్ లక్ష్మీ లావణ్య




**తాళ్లపూడి,ఏప్రియల్ 21, ప్రజాజ్యోతి న్యూస్** ఎన్నో దశాబ్దాల నుండి నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం భూముల రీ సర్వే కార్యక్రమం చేపట్టిందని తాళ్లపూడి తహసిల్దార్ లక్ష్మీ లావణ్య అన్నారు. తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో 5 వ దశ రీసర్వే పై గ్రామసభ నిర్వహించి అవగాహన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ రైతులు రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధునిక సాంకేతిక పరికరాలతో భూములు సర్వే చేపట్టనున్నట్టు తెలిపారు.సర్వే నందు గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియలో మీ యొక్క భూ సమస్యలు అనగా సర్వే నెంబర్లు తప్పుగా నమోదు అయి ఉండటం, ఒక సర్వే నెంబర్ ఆన్లైన్ అయి ఉండి భూమి మీద వేరే నెంబర్ లో ఉండటం, చనిపోయిన వారి పేరు మీద ఉన్న భూములు వారి కుటుంబ సభ్యులకు మ్యుటేషన్ ద్వారా పేర్లు మార్చుటకు ఇలాంటి మొదలైన సమస్యలు ఈ యొక్క రీ సర్వే నందు పరిష్కారం అవుతాయని, కావున పొలం ఉన్న రైతులు అందరూ ఈ రీ సర్వే కి సహకరించి మీ యొక్క సమస్యలు పరిష్కరించుకోవాలని తెలియజేశారు. సర్వేపై రైతులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సత్యనారాయణ,పైడిమెట్ట పంపింగ్ స్కీం అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీ రామచంద్రమూర్తి, జనసేన మండల ప్రధాన కార్యదర్శి చెవ్వూరి రాము,వీఆర్వోలు నాగేశ్వరరావు, ప్రకాష్, సంజీవరావు, ప్రవీణ్, గ్రామ సర్వేయర్లు,రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఏప్రిల్ 21ని కార్మికుల డిమాండ్ డే గా పాటించాలి ఐఎఫ్టియు కేంద్ర కమిటీ పిలుపు

**నోయిడా కార్మికుల ఆందోళనకు ఐఎఫ్టియు సంఘీభావం**



**గుంతకల్లు ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు ) ఆధ్వర్యంలో ఏప్రిల్ 21 ని కార్మికుల డిమాండ్ డే గా పాటించాలని జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్లో నోయిడా కార్మికుల ఆందోళ నకు సంఘీభావంగా మద్దతు గా ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని నోయిడా పారిశ్రామికవాడలో ఏప్రిల్ 11 వ తారీఖున కార్మికులకు 15 సంవత్సరాలుగా జీతాలు పెంచలేదని యాజమాన్యాల మీద తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తూ దాదాపుగా లక్ష మంది కార్మికులు ఆందోళన చేపట్ట డం జరిగినది. కార్మికుల ఆందోళన కార్యక్రమం మీద ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ పోలీసుల ద్వారా అణిచివేయాలని ప్రయత్నించ డాన్ని మేము తీవ్రంగా ఖండిస్తూ వ్యతిరేకిస్తున్నాము. చతిస్గడ్ రాష్ట్రంలో వేదాంతి పవర్ ప్లాంట్ లో యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఏప్రిల్ 14వ తారీఖున బాయిలర్ బ్లాస్ట్ జరిగి 17 మంది కార్మికులు మరణించడం, 38 మంది కార్మికులకు రక్త గాయాలై ఆసుపత్రి పాలు కావడం జరిగినది. ఉత్తరప్రదేశ్ హర్యానా బీహార్ చతిస్గడ్ బిజెపి పాలిత రాష్ట్రాలలో ఏప్రిల్ ఒకటో తారీకు నుండి అమలు లోని వచ్చిన లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ కార్మికు లు వేలాదిమంది తమ నిరసనను వ్యక్తం చేయడం జరుగుతున్నది. దాని ఫలితంగానే నోయిడాలో పెద్ద ఎత్తున కార్మికులు ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగి నది. దీని ఫలితంగా హర్యా నా రాష్ట్ర ప్రభుత్వం కార్మికు లకు 35% వేతనాలు పెంచు తున్నామని ప్రకటించడం, యుపి రాష్ట్రంలో రెండు జిల్లాలలో 21% కార్మికులకు వేతనాలు పెంచుతున్నామని ముఖ్యమంత్రి ప్రకటించడం కార్మికుల పోరాటాల ఫలితం గానే వేతనాలు పెంచుకున్నా రని లేకపోతే కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారు లకు బహుళ కంపెనీలకు కట్టు బానిసలుగా పనిచేసే పరిస్థితి ఉన్నది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మికుల ఉద్యమా లను దృష్టిలో ఉంచుకొని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయడం, కార్మికులకు కనీస వేతనం రూ: 30,000 రూపాయలు ఇవ్వడం, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించడం, నోయిడా కార్మికుల మీద అక్రమంగా బనాయించిన క్రిమినల్ కేసులను రద్దు పరచడం, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ను రద్దు పరచి వాటి స్థానంలో శాశ్వత ఉద్యోగాల ను నియమించడం, కార్మికు లు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను పునరుద్ధరిం చడం. ఈ డిమాండ్ లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంట నే అమలు పరచాలని కోరుచున్నాము లేనిపక్షంలో పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా కార్మికులు ఆందోళనలు చేపట్టే పరిస్థితులు ఉన్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి రామ్ దాస్, జిల్లా కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, పి డి ఎస్ యు నియోజవర్గం కార్యదర్శి వినోద్ సాయి ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు షేక్షావలి భాష రామంజి గోపి నెట్టప్ప అడవి రాముడు తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు 5జీ మొబైల్స్ పంపిణీ

- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్
- గ్రామాభివృద్ధికి మరో ముందడుగుగా కూటమి చర్యలు ఎమ్మెల్యే కూన రవికుమార్
- గ్రామాల్లో ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందించడమే లక్ష్యం
- వి.ఓ. ఏ వ్యవస్థ ద్వారా ప్రజలు చేరే సేవలు మరింత మెరుగుపడతాయి







**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో వెలుగు ఏపీఎంలు ఆర్ రామమూర్తి , గురుగుబెల్లి శ్యామల రావు ఆధ్వర్యంలో అన్ని గ్రామ సంఘ సహాయకులు (వి.ఓ.ఎ) లకు నిర్వహించిన 5+ మొబైల్ ఫోన్లను పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో ప్రభుత్వ సేవలు వేగవంతంగా, పారదర్శకంగా అందించడానికి 5+ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.వి.ఓ. ఏ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరే సేవలు మరింత మెరుగుపడతాయని, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు త్వరగా చేరేలా ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు.గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో డిజిటల్ సేవలను విస్తరించడం ద్వారా ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వల్ల గ్రామాల్లో పరిపాలన మరింత సమర్థవంతంగా మారి, ప్రజలకు అందే సేవల నాణ్యత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.డ్వాక్రా మహిళలకు ఎంటర్ప్రెన్యూయర్లు గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జనార్ధన సెర్ప్ లిర్లీహుడ్ డైరెక్టర్ పద్మావతి డి.ఆర్.డి. ఏ పీడీ పి కిరణ్ కుమార్ సెర్ప్ మహిళా అడిషనల్ డైరెక్టర్ మహిత ,పి.ఈ రాజశ్రీ ,డి.ఆర్.పి. ఏ డి.పి.ఎం ఎల్.హెచ్ సన్యాసి రావు ,మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి జిల్లా టి. ఎన్.టి.యు సి అధ్యక్షులు గాడు నారాయణ రావు టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు, కాలేపు శ్రీనివాస రావు ,బొడ్డేపల్లి సత్యం ,ఆనం పాపారావు దండా మురళీ లోలుగు కామరాజు ,సువ్వారి మధు పైడి అరుణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వి.ఓ. ఏ లు వెలుగు సిబ్బంది, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం.ఆశీర్వదించండి



కాపవరం సభలో మంత్రి నిమ్మల రామా నాయుడు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 21.** ఎన్నికలలో ఇచ్చిన హామీలను అనతి కాలం లోనే అమలు పరుస్తూ అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఈ ప్రభుత్వంను ప్రజలు ఆశీర్వదించాలని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఇరిగేషన్ శాఖ నిధుల నుండి రూ 3 కోట్ల నాలుగు లక్షల వ్యయంతో చేపట్టనున్న పోడూరు మండలం కొమ్ముచిక్కాల, పాలకొల్లు మండలం కాపవరం లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు మంగళవారం శంఖు స్థాపన చేశారు. అనంతరం కాపవరం లో జరిగిన సభలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఈ రోజు మూడు కోట్ల నాలుగు లక్షల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అదేవిధంగా ఇప్పుడు కాపవరంలో కోటి 26 లక్షల రూపాయలు పనులకు శంకుస్థాపన చేసామన్నారు. మన ప్రభుత్వం అధికారములోకి వచ్చిన తర్వాత అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లుతు న్నామని అన్నారు. గత ప్రభుత్వం అయిదేళ్లలో చేసిన అభివృద్ధి శూన్యమని అప్పులు మిగిల్చి పోయారన్నారు. కూటమి ప్రభుత్వం ఆ అప్పులు తీరుస్తూనే అభివృద్ధి, సంక్షేమం కు నిధులు సమకూర్చటం జరుగుతున్నదన్నారు. నియోజకవర్గం లో అన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరా మంచి నీరు సరఫరా సీసీ రోడ్లు ఇన్నర్ రోడ్లు లింక్ రోడ్లు కాలువ రక్షణ గోడలు వంతెనల నిర్మాణం అన్ని అభివృద్ధి పనులు చేసామని మరి కొన్ని చేస్తున్నామని మంత్రి తెలిపారు. నియోజకవర్గం ను పూర్తి స్తాయిలో అభివృద్ధి చెయ్యటమే లక్ష్యం గా పనిచేస్తున్నానని అన్నారు. ఏ ఎం సి చైర్మన్ కోడి విజయభాస్కర్ టీడీపీ రాష్ట్ర కార్యక్రమం నిర్వాహక కార్యదర్శి అంగర రామమోహన్ టీడీపీ నాయకులు జి సూర్యనారాయణ రాజు దాసరి రత్నరాజు రజని కుమార్ పీతల శ్రీనివాస్ ఆదిలక్ష్మి జి రఘురామరాజు కోలాటి రాధ జనసేన నాయకులు తులా రామలింగేశ్వర రావు టీడీపీ నాయకులు రామచంద్రుడు ఆదినారాయణ మీసాల సత్యనారాయణ దూబా వెంకటేశ్వరరావు నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు కూటమి నాయకులు అధికారులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## మహిళలు భద్రతపై అవగాహన...

మహిళ రక్షణ కోసం శక్తి యాప్
పత్తికొండ డి.ఎస్.పి వెంకట్రామయ్య



**హాలహర్వి ఏప్రిల్ 21ప్రజాజ్యోతి న్యూస్:-** మహిళలు ,బాల బాలికలు అఘాయిత్యాలు, నేరాలపై అవగాహన కలిగి ఉండాలని పత్తికొండ డిఎస్పి వెంకట్రామయ్య పేర్కొన్నారు. మంగళవారం హాలహర్వి మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో మహిళలు భద్రతపై, నేరాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య పాల్గొని మాట్లాడుతూ. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా ధైర్యంగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించిన లేదా వేధింపులకు గురిచేసిన వెంటనే పోలీసులు ఆశ్రయించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం శక్తి యాప్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ యాప్ బటన్ నొక్కగానే పోలీసులు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను రక్షిస్తారని అన్నారు. ఫోన్ యాప్ లోన్ తీసుకోవద్దని ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పవద్దని తెలిపారు. అలా ఓటీపీ చెప్పినవారు ఇప్పటికే ఎంతోమంది మోసపోయారన్నారు. డ్రగ్స్ ఎవరైనా చేస్తుంటే 1972 కు ఫోన్ చేయాలని తెలిపారు. అంగన్వాడి వారితో అలాగే ఆశ వర్కర్లతో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవగాహన చేపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సి ఐ రవిశంకర్ రెడ్డి, ఎంపీడీవో వరలక్ష్మి, హాలహర్వి ఎస్సై ఈశ్వరరావు, ఐసిడిసి సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది, పొదుపు మహిళలు ,గ్రామంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెలియాపుట్టి బస్సు షెల్టర్ కు శంకుస్థాపన



**మెలియాపుట్టి (ప్రతినిది ) ప్రజా జ్యోతి ఏప్రిల్ 21** మెలియాపుట్టి మండలంలోని తూము కొండ-ఆకులమ్మ గుడి దగ్గర బస్సు షెల్టర్ నిర్మాణానికి కోసమాల పిఎస్ఎస్ అధ్యక్షుడు సలనామోహన్ రావు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికుల సౌకర్యార్థం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎంపీ నిధులు రూ.8 లక్షలతో బస్సు షెల్టర్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకట తదితరులు ఉన్నారు.

## మహానాడు స్థలాన్ని అధికారులతో కలిసి సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజిఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిం చనున్న "మహానాడు" కార్యక్రమానికి సంబం ధించి ఏర్పాట్లు వేగవం తం అవుతున్నాయి. రాష్ట్ర పార్టీ అధ్యక్షుల ఆదేశాల మేరకు శ్రీకాకుళం జిల్లా పైడి భీమవరంలో ప్రతిపాదిత ప్రాంగణాన్ని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే, అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ సభ్యుడు మామిడి గోవిందరావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వేదిక ఏర్పాట్లు, పార్కింగ్, తాగునీరు, రహదారి సౌకర్యాలు, భద్రతా చర్యలు వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించారు. మహానాడుకు భారీగా కార్యకర్తలు, నాయకులు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

## నేడు నిరుద్యోగులకు జాబ్ మేళా...




**చాగలమర్రి, ఏప్రిల్ 21( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రిలోని వాసవి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈనెల 22న వీరాంజనేయ సర్వీస్, ఈఎంసి కొప్పర్తి కడప ఎలక్ట్రానిక్ కంపెనీ నిర్వాహకులు నిరుద్యోగులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం వారి విలేకరులతో మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటిఐ, ఎంబీఏ, డిప్లమో, ఎంసీఏ, బీటెక్ చదువుకు న్న నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ వేల నిర్వహించి ఎంపిక చేయబడిన వారిని కంపెనీ సిబ్బందిగా తీసుకుంటామన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే వారు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, చదువుకున్న విద్యార్హత నకలు సర్టిఫికెట్లు తీసుకొని వాసవి కళాశాలలోని ప్రాంగణానికి ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలియజేశారు.

## బదిలీ పైవెళ్లు తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లబత్తుల కార్తీక్ ను ఘణంగా సన్మానించిన మాలసంఘాల జేపీసీ రాష్టా కార్యదర్శి దస్తగిరి



**నంద్యాల ఎప్రిల్ = 21 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ గా పని చేసిన కొల్లబత్తుల కార్తీక్ గారిని బదిలీపై వెళుతున్న సందర్భంగా మంగళవారం నాడు ఆయన చాంబర్లో కలిసి మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ముందుగా శాలువా పూలమాలతో సత్కరించారు మాల సంఘాల జేఏసీ రాయలసీమ అధ్యక్షులు చెరుకూరు అశోక్ రత్నం మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి వారి రూరల్ మాట్లాడుతూ జిల్లాలో అతి అనాధికాలంలో భూ సమస్యల పరిష్కరించడంలో తనదైన శైలిలో పనిచేశారని అలాంటి అధికారి బదిలీ పై ఎల్లుతుండడం బాధాకరమని ఆయన అన్నారు ఆయన చేసిన సేవలను మరువలేనివని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఖాదీ ,చేనేత రంగాలకు వేర్వేరు క్లస్టర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం

- క్లస్టర్ ఏర్పాటు ద్వారా చేనేత ,ఖాదీ వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం
- తద్వారా కార్మిక కుటుంబాలకు ఆదాయం పెరిగి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి
- కార్మికులకు మూడు రెట్ల మజూరు వచ్చేలా కృషి చేస్తా రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు ఖాదీ ,చేనేత రంగాలకు వేర్వేరు క్లాస్టర్ల ఏర్పాటు చేయడం ద్వారా నేతన్నలకు ప్రయోజనం చేకూరవచ్చునని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో దేవాంగుల భవన్ లో చేనేత ,ఖాదీ కార్మికులతో వారి స్థితిగతులపై ఏర్పాటు చేసిన సమీక్షలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చేనేత ,ఖాదీ లు వేర్వేరు రంగాలని ,పొందూరు లో క్లస్టర్లు ఏర్పాటు చేసి వారి వస్త్రాలకు మార్కెట్ సదుపాయం కల్పిస్తే నేత కార్మిక కుటుంబాలకు ఆదాయం పెరిగి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. మజూరు విషయంలో చేనేత కార్మికులకు వచ్చే మజూరుకు మూడు రెట్లు అందించేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పొందూరు చేనేత వస్త్రాలను నేసే నేత కార్మికుల స్థితిగతులపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మహిళా చేనేత కార్మికులను ఆర్థికంగా ఎదిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులు తీసుకోవాలన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పొందూరు లో ప్రత్యేక క్లస్టర్లు



ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జనార్ధన సెర్ప్ లిర్లీహుడ్ డైరెక్టర్ పద్మావతి డి.ఆర్.డి. ఏ పీడీ పి కిరణ్ కుమార్ సెర్ప్ మహిళా అడిషనల్ డైరెక్టర్ మహిత ,పి.ఈ రాజశ్రీ ,డి.ఆర్.పి. ఏ డి.పి.ఎం ఎల్.హెచ్ సన్యాసి రావు ,మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ జిల్లా టి. ఎన్.టి.యు సి అధ్యక్షులు గాడు నారాయణ రావు టిడిపి



జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు, కాలేపు శ్రీనివాస రావు ,బొడ్డేపల్లి సత్యం ,ఆనం పాపారావు దండా మురళీ లోలుగు కామరాజు సువ్వారి మధు,జాడ శ్రీనివాస రావు పైడి అరుణ,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వి.ఓ. ఏ లు వెలుగు సిబ్బంది, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల పూటకు భరోసా అన్న క్యాంటీన్

**అన్న క్యాంటీన్‌లతో ఆకలి కడుపుకు ఆపన్నహస్తం**

**బాపట్ల ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**దపేదల ఆకలి తీర్చే అక్షయపాత్రలా అన్న క్యాంటీన్లు నిలుస్తున్నాయి. రోజూ కూలి కోసం కష్టపడే వారికీ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకూ ఇవి నిజమైన ఆపన్నహస్తంగా మారాయి. కేవలం ఐదు రూపాయలకే అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తూ ప్రజల జీవనానికి భరోసా కల్పిస్తున్నాయి. బాపట్ల పట్టణంలో నడుస్తున్న అన్న క్యాంటీన్‌లో ప్రతిరోజూ వందలాది మంది పేదలు కడుపునిండా తింటున్నారు. ఉదయం సుమారు 350 మంది, మధ్యాహ్నం మరో 350 మంది, రాత్రి 150--170 మంది వరకు భోజనం చేస్తున్నారు. నాణ్యతతో కూడిన ఆహారం, శుభ్రతతో కూడిన సేవలతో ఈ క్యాంటీన్ ప్రజల మన్ననలు పొందుతోంది. వారంలో బుధవారం, శనివారం రాత్రి వెజిటబుల్ బిర్యాని కూడా కేవలం 5 రూపాయలకే అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.



**కె. రాంబాబు (బేల్దారి కూలీ, వెదుళ్ళపల్లి)**

రోజూ కూలి పనుల కోసం బాపట్లకు వచ్చే రాంబాబు అన్న క్యాంటీన్‌పై మాట్లాడుతూ తృప్తిగా తింటున్నాను అని ఆనందం వ్యక్తం చేశారు. ఒక రోజు కూలి వచ్చినా రాని రోజులు కూడా ఉంటాయి. హోటల్‌లో తినాలంటే చాలా ఖర్చు అవుతుంది. కానీ ఇక్కడ కేవలం ఐదు రూపాయలకే టిఫిన్, భోజనం దొరుకుతోంది. మిగిలిన డబ్బు ఇంటికి తీసుకెళ్లగలుగుతున్నాను. చాలా ఉపశమనం, అని చెప్పారు.

**సయ్యద్ మస్తాన్ బాషా (ఇస్లాంపేట, బాపట్ల)**

ఆరోగ్య సమస్యలతో పని చేయలేని స్థితిలో ఉన్న మస్తాన్ బాషా మాట్లాడుతూ కళ్లలో కృతజ్ఞత కనిపించింది. పనిచేయలేను, కుటుంబం లేదు. పింఛన్‌తోనే జీవిస్తున్నాను. రోజూ ఇక్కడికి వచ్చి భోజనం చేస్తాను. పది రూపాయలకే రెండు పూటలు తినగలుగుతున్నాను. నాకు ఇది జీవనాధారం, ప్రభుత్వమే పింఛన్తో అన్నా క్యాంటీన్ తో నన్ను పోషిస్తుంది అని ఆనందం వ్యక్తం చేశారు.

సత్యవతి (పాండురంగాపురం, బాపట్ల మండలం) ఆరోగ్య సమస్యలతో బాపట్లకు వచ్చిన సత్యవతి అన్న క్యాంటీన్ సేవలను కొనియాడారు. హోటల్‌లో తినే పరిస్థితి లేదు. ఇక్కడ ఐదు రూపాయలకే నాలుగు రకాల వంటకాలతో భోజనం పెట్టారు. రుచిగా ఉంది... పేదలకు ఇంతకంటే మేలేముంది అని సత్యవతి సంతోషం వ్యక్తం చేశారు. అన్న క్యాంటీన్‌లో అందుతున్న ఆహార నాణ్యత, సేవలపై మున్సిపల్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. శుభ్రత, రుచితనం, సమయపాలనలో ఎక్కడా రాజీ పడకుండా సేవలు అందిస్తున్నారు. అన్న క్యాంటీన్లు కేవలం భోజనం అందించే కేంద్రాలు మాత్రమే కాదు... పేదల కడుపు నింపే తల్లిలాంటి ఆదరణ. రోజు గడవడానికి పోరాడే వేలాది మందికి ఇవే నిజమైన భరోసా.

# ఎస్పీ సీరియస్ యాక్షన్ గంజాయి రాకెట్లపై ఉక్కు పాదం

బాపట్ల పోలీసుల భారీ దాడి -- 29 మంది అరెస్ట్

2.75 కేజీల గంజాయి, 23 మొబైల్ ఫోన్లు స్వాధీనం

నాలుగు ప్రాంతాల్లో ఏకకాలంలో పోలీసుల రైడ్స్

ట్రైన్ మార్గం ద్వారా గంజాయి సరఫరా వెలుగులోకి

ప్రధాన నిందితుడు ప్రేమ్ కుమార్‌పై పాత కేసుల బాట

ఐటి కోర్ సహకారంతో ఆపరేషన్ సక్సెస్



**బాపట్ల ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిన బాపట్ల పోలీసులు భారీ ఆపరేషన్ నిర్వహించి గంజాయి ముఠాలపై గట్టిగా దాడి చేశారు. ఈ దాడుల్లో మొత్తం 29 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసి, రూ.1.50 లక్షల విలువైన 2.75 కేజీల గంజాయి, 23 మొబైల్ ఫోన్లు, రూ.15,500 నగదును స్వాధీనం చేసుకున్నారు.మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ కేసు వివరాలను వెల్లడించారు. జిల్లాలో ఎవరైనా గంజాయి విక్రయం, రవాణా లేదా వినియోగం చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అరవపాలెం శ్మశానం వద్ద 6 మంది, బాలకృష్ణాపురం కాలువ వద్ద 7 మంది, జమ్ములపాలెం డంపింగ్ యార్డ్ వద్ద 8 మంది, ఉప్పరపాలెం శ్మశాన వాటిక వద్ద 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు అత్తుమురి ప్రేమ్ కుమార్ గతంలో కూడా గంజాయి కేసుల్లో నిందితుడిగా ఉండటంతో అతని కదలికలపై నిఘా పెట్టారు. అతడు ఒడిశా సరిహద్దు ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేసి ట్రైన్ ద్వారా బాపట్లకు తెచ్చి ఇతరులకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.డీఎస్పీ సిహెచ్ చంద్రమౌళి ఆధ్వర్యంలో సీఐ ఆర్. రాంబాబు, ఎస్ఐ ఎం. విజయ్ కుమార్, మహిళా ఎస్ఐ షేక్ నస్రీన్, ఏఎస్ఐ షేక్ కరీముల్లా తదితరులు నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సమన్వయంతో ఆపరేషన్ నిర్వహించారు. ఐటి కోర్ విభాగం సాంకేతిక సహకారం అందించింది.వివిధ ప్రాంతాల్లో పట్టుబడిన నిందితుల వద్ద నుంచి మొత్తం 2.75 కేజీల గంజాయి, 23 మొబైల్ ఫోన్లు, రూ.15,500 నగదు స్వాధీనం చేసుకున్నారు ఈ కేసులో కీలక నిందితుడు సరోజ్ ఖరా పరారీలో ఉండగా, అతడిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని పోలీసులు తెలిపారు. ఫార్వర్డ్, బ్యాక్‌వర్డ్ లింకేజీలపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. గంజాయి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై పీడీ చట్టం కింద చర్యలు తీసుకొని జిల్లా బహిష్కరణకు కూడా వెనుకాడమని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరిచిన సీఐ ఆర్. రాంబాబు, ఎస్ఐ ఎం. విజయ్ కుమార్, మహిళా ఎస్ఐ షేక్ నస్రీన్, ఏఎస్ఐలు షేక్ కరీముల్లా, బ్రహ్మం, హెడ్ కానిస్టేబుల్లు హెచ్. వెంకటేష్, జి. గోపేశ్వరరావు, బోనసి మనోజ్, కానిస్టేబుల్లు పి. శివబాబు, పి. మురళీకృష్ణ, కృష్ణారావు, ఏఆర్ కానిస్టేబుల్లు యాకోబు, వెంకటేష్ (డ్రైవర్లు), హోంగార్డ్ ఎస్. కృష్ణ కిషోర్‌లను ఎస్పీ అభినందించి నగదు బహుమతులు అందజేశారు.

## సోమవారం మినర్వా ప్రాంగణంలో ఐదో తరగతి విద్యార్థుల " గ్రాడ్యుయేషన్ డే "వేడుకలు మరియు వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ (ఏప్రిల్ 21)** ఐదో తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ చైర్మన్ శ్రీ కొమ్ముల కన్నబాబు, మినర్వా చైర్మన్ ముత్యాల మురళీకృష్ణ, చేతుల మీదుగా సర్టిఫికెట్, మెడల్ ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ లో డిస్ట్రిక్ట్ మొదటి ర్యాంక్ సాధించడం చాలా ఆనందంగా ఉందని అందరికీ మంచి విద్య అందించాలని ఈ మినర్వా సంస్థలు స్థాపించడం జరిగిందని తెలియజేశారు. ముఖ్యఅతిథి శ్రీ కొమ్ములు కన్నబాబు మాట్లాడుతూ మినర్వా ప్రాంగణం లో వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుందని, పిల్లలు చదువుకోవడానికి అనుగుణంగా ఉంటుందని, ఇక్కడ ఉన్న ఆధునిక వసతులు చాలా బాగున్నాయని, 40 వసంతాల మినర్వాలో ఉన్నత స్థాయిలో ఎంతోమంది విద్యార్థులు ఉన్నారని తెలియజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీహరి డిగ్రీ ప్రిన్సిపల్ హరిబాబు, వైస్ ప్రిన్సిపాల్ మట్టపర్తి శ్రీ లక్ష్మణ్ కుమార్, శాలిని, దీప్తి విజయలక్ష్మి, రత్నం, గఫూర్, నాగేశ్వరరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆదిశంకర జయంతి మహోత్సవం...

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న
అభినవ శంకరానంద స్వామి.......



**చాగలమర్రి,ఏప్రిల్ 21( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రిలోని పాత శివాలయంలో ఆదిశంకర జయంతి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భాగవత, రామాయణ గ్రంథాలను చదివి విశదీకరించారు. శ్రీ అభినవ శంకరానంద స్వామి మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ జరగాలని ప్రతి ఒక్కరూ భక్తితో ప్రార్థనలు నిర్వహించాలన్నారు.మనమంతా హిందుబంధువులం అని చాటి చెప్పారు.ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు, ఆచార్యులు వేదాంత గీత శివం ఫౌండేషన్ మరియు గురు భక్తులు శ్రీ అభినవ శంకరానంద స్వామి చేతులమీదుగా దక్షిణామూర్తి చిత్రపటాలను పంపిణీ చేశారు.పూజ అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ వీరంరెడ్డి విజయభాస్కర్ రెడ్డి వీరంరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అంగడి రాజేష్ అమర్ కోటేశ్వరయ్య రామకృష్ణ సుమన్ సమరసత సేవా ఫౌండేషన్ సంయోజిత మహిళా కన్వీనర్ యల్లంపల్లె లక్ష్మీదేవి సహ కన్వీనర్ బచ్చు సునీత కమిటీ సభ్యులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పురాణ విజ్ఞాన పోటీ విజేతలకు సన్మానం



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 21( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** సనాతన ధర్మం మరియు పురాణాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహిస్తున్న 'సనాతన పురాణ ప్రశ్నా విజ్ఞానం' వాట్సాప్ గ్రూప్ పోటీల విజేతలకు వొమ్మంగిలో ఘనంగా సన్మానం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం , సమరసత సేవా ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రతిరోజూ అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పిన వారిలో, డ్రా పద్ధతిలో ఎంపికైన ఎనిమిది మంది విజేతలకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలను అందజేశారు. విజేతల్లో హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మల్లవరం వంటి వివిధ ప్రాంతాల వారు ఉన్నారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామిశెట్టి బులి రామకృష్ణ (నాని), సుంకర భవాని, దేశెట్టి పెద్దకాపు, బి. పేర్రాజు పాల్గొన్నారు. గ్రూప్ అధ్యక్షులు నడకుదురు బాబూరావు మాట్లాడుతూ సనాతన విజ్ఞానాన్ని భావితరాలకు అందించడమే తమ లక్ష్యమని, ఆసక్తి గల వారు ఎవరైనా ఈ గ్రూపులో చేరవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కొప్పన కోటేశ్వరరావు, సురవరపు రమేష్, మదేపల్లి శ్రీను, తోలేటి రామకృష్ణ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దల మధ్య పెద్దమ్మ తల్లి దేవర హాజరైన రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రజక.

**నంద్యాల ఎప్రిల్ = 21 ప్రజాజ్యోతి** రుద్రవరం మండలం రుద్రవరం గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవర ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన అనుచరులతో కలిసి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి మెలిసి భక్తిశ్రద్ధలతో దేవరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇటువంటి సాంప్రదాయ ఉత్సవాలు ప్రజల ఐక్యతను భక్తిని బలపరుస్తాయని పేర్కొన్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా, సుఖ సంతోషాలతో మెలగాలని ఆకాంక్షించారు.



## ఎంపి సానా సతీష్ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**--పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ ఆశాకిరణం-ఎంపీ పిఎ గౌరీ శంకర్**



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**పేద కుటుంబాలకు ఆదుకోవడంలో ముఖ్యమంత్రి సహాయనిధి కీలక పాత్ర పోషిస్తోందని మరోసారి రుజువైంది.రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు సిఫార్సుతో రూ.7,35,965 విలువైన 15 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అదనంగా ప్రధానమంత్రి సహాయనిధి ద్వారా రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో పేద కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది.ఈ సందర్భంగా ఎంపీ వ్యక్తిగత సహాయకుడు గౌరీ శంకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల ఆరోగ్యానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు.గత రెండేళ్లలో 1,43,314 మంది రోగులకు రూ.1293 కోట్లకు పైగా సాయం అందించడం ఆయన సంకల్పానికి నిదర్శనమన్నారు.ఉగాది, నూతన సంవత్సరం,జన్మదినం వంటి ప్రత్యేక సందర్భాల్లో సీఎం సహాయనిధి విడుదలపై తొలి సంతకం చేయడం ఆయన సేవాభావాన్ని ప్రతిబింబిస్తోందన్నారు.నిన్న ఆయన జన్మదినం సందర్భంగా రూ.56.39 కోట్ల విడుదలకు ఆమోదం తెలుపుతూ పేదల పట్ల తన కట్టుబాటు ను మరోసారి చాటారని తెలిపారు.ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఆపద్బాంధవంగా మారి,అనేక కుటుంబాల్లో చిరునవ్వులు పూయిస్తున్నదని గౌరీ శంకర్ చెప్పారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇబ్బందులు పడిన ప్రజలకు ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పెద్ద ఊరటనిస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్ (బున్ని),ఎంపీ కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి,నులుకుర్తి వేంకటేశ్వరరావు,గింజాల శ్రీనివాస్, కామాడి దశరథుడు,కోటిపల్లి సతీష్,ఎర్రంశెట్టి చలపతి,సాయిబాబా,బర్ల శ్రీనివాస్,జున్నూరి బాబ్జి,దుర్గారావు,సిరియాల కొండబాబు,నరేంద్ర,పబ్బినీడి అజయ్,అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌తో సురక్షితం - డ్రగ్స్‌కు గుడ్‌బై చెప్పాలంటూ పోలీసుల పిలుపు




**బాపట్ల ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**విద్యార్థుల్లో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడం, మహిళల భద్రతపై చైతన్యం కల్పించడం లక్ష్యంగా బాపట్ల పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల రోడ్డులోని బీఈసీ కాలేజీలో రూరల్ సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో మరియు శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా రూరల్ సీఐ ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా ఇలాంటి కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే 1972 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరమే కాకుండా జీవితాలను నాశనం చేస్తాయని హెచ్చరించారు.అనంతరం ఉమెన్ ఎస్సై అలేఖ్య మాట్లాడుతూ మహిళల భద్రత కోసం శక్తి యాప్ ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరు తమ మొబైల్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అఘాయిత్యాలు జరిగినా వెంటనే 112 కు ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.అలాగే సూర్యలంక రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కూడా శక్తి యాప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల సబ్‌డివిజన్ శక్తి టీం సభ్యులు, టౌన్ ఉమెన్ ఎస్సై నస్రీన్ పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరాన్ని వివరించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మత్తు పదార్థాల వినియోగం నేరమని హెచ్చరించారు.ఈ కార్యక్రమాల్లో ఈగల్ టీం, శక్తి టీం సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ కుటుంబరావు నాయక్, ఉమెన్ కానిస్టేబుల్ నారాయణమ్మ, కాలేజీ యాజమాన్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హై కోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని డిమాండ్

**నిధి పోర్టల్ పేరుతో ఆపేసిన ఉద్యోగుల జీతాలను వెంటనే విడుదల చెయ్యాలి**

**కాంట్రాక్ట్ ఉద్యోగుల కొనసాగింపు ఉత్తర్వులను వెంటనే విడుదల చెయ్యాలి**



**కూనవరం ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి )** ఈ రోజు కూనవరం మండల కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు, రాష్ట్ర సలహాదారులు ఎం నెహ్రూ, ఐ యన్ టి యు సి డివిజన్ అధ్యక్షులు డి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని గుర్తు చేశారు నిధి పోర్టల్ పేరుతో కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాలను ఆపేశారని దానివలన ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని అలాగే ఏప్రిల్ నెల మొదటి లో ఇవ్వాల్సిన కాంట్రాక్ట్ ఉద్యోగుల కొనసాగింపు ఉత్తర్వులను ఇంకా ఇవ్వలేదని త్వరగా ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే అనేక రకాల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఉన్నత అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం శూన్యంగా ఉందని అన్నారు జిల్లా స్థాయి అధికారులు అలా ఉంటే ఉద్యోగుల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు ఉద్యోగులు అందరు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి కె అర్జున్, డివిజన్ ప్రధాన కార్యదర్శి టి రామకృష్ణ, ఎస్ వెంకటేశ్వర్లు,కె. దుర్గ, ఎ. సుజాత, హరిని, వెంకటమ్మ, ఆదిలక్ష్మి భవాని, భయమ్మ, భూబమ్మ, కూనవరం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఎ యన్ యం,తదితరులు పాల్గొన్నారు

# బద్వేల్ కార్యకర్త సేవా దృక్పథానికి నారా లోకేష్ ప్రశంసలు









**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)**ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదినాన్ని పురస్కరించుకుని బద్వేల్‌లో చేపట్టిన సేవా కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ గారు కొనియాడారు. బద్వేల్‌కు చెందిన రాజశేఖర రెడ్డి (బద్వేల్ మండలం కోన సముద్రం పంచాయతీ జోగి రెడ్డి గారి పల్లె )అనే కార్యకర్త పేదలకు అన్నదానం చేస్తూ చంద్రబాబు గారిపై తనకున్న అభిమానాన్ని చాటుకోవడంపై లోకేష్ గారు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్ (ఎ) వేదికగా స్పందిస్తూ.. "పేద ప్రజల ఆకలి తీరుస్తూ చంద్రబాబు గారి జన్మదిన వేడుకలు జరపడం ఆయన సేవా వారసత్వానికి ఇచ్చే నిజమైన గౌరవం" అని రాజశేఖర రెడ్డిని అభినందించారు. బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ కె. రితేష్ రెడ్డి గారి మార్గదర్శకత్వంలో కార్యకర్తలు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం పట్ల పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఐసిడిఎస్ ప్రత్తిపాడు ప్రాజెక్టులో వర్కర్ మరియు హెల్పర్స్ పోస్టులకు అవకాశాలు

**-సిడిపిఓ పద్మావతి**

**--ఏలేశ్వరం,ప్రత్తిపాడు మండలాల పరిధిలో 12 మందికి ఉద్యోగ అవకాశం**

**--ఒక వర్కర్,11 హెల్పర్లకు అవకాశమున్న సిడిపిఓ పద్మావతి.**





ఆర్.సి.నెం.7/ఎ/2026, తేది:21.04.2026.

ఐ.సి.డి.యస్ ప్రాజెక్టు, ప్రత్తిపాడు పరిధిలో ఖాళీగా యున్న అంగన్వాడీ వర్కర్ మరియు అంగన్వాడీ హెల్పర్ పోస్టుల ఎంపిక కొరకు జారీ చేయబడిన ప్రకటన.

ఐ సి డి యస్ ప్రాజెక్టు, ప్రత్తిపాడు నందు ఏర్పడిన మరియు ఈ దిగువ పేర్కొన్న అంగన్వాడీ వర్కర్ మరియు అంగన్వాడీ హెల్పర్ పోస్టుల ఖాళీని ప్రభుత్వము వారు నిర్దేశించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ అనుసరించి ఐ సి డి యస్ ప్రాజెక్టు ను ఒక యూనిట్ గా పరిగణించి అమలు చేయుటకు గాను సదరు ఖాళీలకు వాటికి ఎదురుగా సూచించిన రిజర్వేషన్ కేటగిరి కేటాయించి సంబంధిత కేటగిరికి చెందిన అభ్యర్థులతో భర్తీ చేయుటకు మెమో నెం.468/A/2022,Dt.20.04.2026 ప్రకారం శ్రీయుత జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి మరియు సాధికారత అధికారిణి, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, కాకినాడ వారి ఆదేశముల మేరకు ఈ దిగువ పేర్కొనబడిన ఖాళీలను పూరించుటకు గాను సంబంధిత అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది.

| క్ర. సం | మండలం | పోస్టు | గ్రామం | అంగన్వాడీ కేంద్రం పేరు | కోడ్ నం. | రిజర్వేషన్ కేటగిరి |
|---|---|---|---|---|---|---|
| 1 | ఏలేశ్వరం | అంగన్వాడీ వర్కర్ | పేరవరం | పేరవరం-1 | 0421094 | S.C.-1 |
| 2 | ఏలేశ్వరం | అంగన్వాడీ హెల్పర్ | ఏలేశ్వరం | ఏలేశ్వరం -1 | 0421078 | O.C. |
| 3 | ఏలేశ్వరం | అంగన్వాడీ హెల్పర్ | భద్రవరం | భద్రవరం-1 | 0421074 | O.C. |
| 4 | ఏలేశ్వరం | అంగన్వాడీ హెల్పర్ | సి.రాయవరం | సి.రాయవరం | 0421087 | O.C |
| 5 | ఏలేశ్వరం | అంగన్వాడీ హెల్పర్ | తిరుమాలి | తిరుమాలి-1 | 0421098 | B.C.-A |
| 6 | ఏలేశ్వరం | అంగన్వాడీ హెల్పర్ | మార్కండేయపురం | మార్కండేయపురం | 0421224 | B.C.-C |
| 7 | ప్రత్తిపాడు | అంగన్వాడీ హెల్పర్ | రాచపల్లి | రాచపల్లి-1 | 0411251 | O.C. |
| 8 | ప్రత్తిపాడు | అంగన్వాడీ హెల్పర్ | రాచపల్లి | రాచపల్లి-2 | 0411252 | S.C.-2 |
| 9 | ప్రత్తిపాడు | అంగన్వాడీ హెల్పర్ | ప్రత్తిపాడు | ప్రత్తిపాడు-5 | 0421125 | B.C.-B |
| 10 | ప్రత్తిపాడు | అంగన్వాడీ హెల్పర్ | తోటపల్లి | తోటపల్లి | 0421217 | S.T. |
| 11 | ప్రత్తిపాడు | అంగన్వాడీ హెల్పర్ | కె.అచ్చంపేట | కె.అచ్చంపేట | 0421221 | O.C.- (Ex-Ser.men) |
| 12 | ప్రత్తిపాడు | అంగన్వాడీ హెల్పర్ | కె.బవురువాక | కె.బవురువాక | 0421094 | O.C.-V.H |

శిశు అభివృద్ధి పథక అధికారిణి,
ఐ సి డి యస్ ప్రాజెక్టు, ప్రత్తిపాడు.
21/04/2026

**కాకినాడ జిల్లా ఏప్రిల్ 21( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కాకినాడ జిల్లా పరిధిలో ఏర్పడిన ఈ దిగువ పేర్కొన్న అంగవాడి వర్కర్ మరియు హెల్పేర్స్ పోస్ట్స్ ఖాళీలను ఆయా గ్రామాలకు చెందిన 10వ తరగతి ఉత్తీర్ణత పొంది 01.07.26 నాటికి 21 సంవత్సరములు నిండి,35 సంవత్సరముల లోపు వయస్సు గల అర్హత కలిగిన స్థానిక వివాహిత మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసిందని సిడిపివో పద్మావతి తెలిపారు. ప్రభుత్వం వారు నిర్దేశించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్లు అనుసరించి ఈ ఖాళీలను వాటికి సూచించిన రిజర్వేషన్ కేటగిరికి సంబంధించిన కేటగిరికి చెందిన అభ్యర్థులతో గ్రామ/వార్డుకు చెందిన స్థానిక వివాహిత మహిళా అభ్యర్థుల భర్తీ చేయుటకు మెమో నెంబర్ 468//2022, తేది.20.04.2026 ప్రకారం జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి మరియు సాధికారత అధికారిణి,జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ,కాకినాడ వారి ఆదేశాలు మేరకు ఈ దిగువ పేర్కొనబడిన ఖాళీలను భర్తీ చేయుటకు గాను సంబంధిత అర్హులైన వివాహిత మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు అర్హత కలిగిన అభ్యర్థులు ప్రత్తిపాడు ఐసిడిఎస్ కార్యాలయం నుండి పొంది తిరిగి అదే దరఖాస్తులను పూర్తి చేసి సంబంధిత ధృవ ప్రతముల నకళ్లను జతపరచి 6.5.2026 లోగా తిరిగి ఇదే కార్యాలయంలో అభ్యర్థి నేరుగా అందజేయాలని సిడిపివో పద్మావతి తెలిపారు.ఏలేశ్వరం మండలంలో మొత్తం ఆరు ఖాళీలకు గాను పేరవరం1 వర్కర్, ఏలేశ్వరం, భద్రవరం1,సి రాయవరం తిరుమాలి మార్కండేయపురం హెల్పర్లు ప్రత్తిపాడు మండలంలో ఆరు ఖాళీలకు రాచపల్లి1,రాచపల్లి 2,ప్రత్తిపాడు, తోటపల్లి,కె అచ్చంపేట బవురువాక సెంటర్లలో హెల్పర్ల ఉద్యోగాల భర్తీ చేయనున్నారు.

# కాలేజీల్లో సంకల్పం జోరు డ్రగ్స్‌పై అవగాహనకు పోలీసుల ముమ్మర చర్యలు

**విద్యార్థుల్లో అవగాహన కల్పించడమే లక్ష్యం**

**గుంటూరు ఎస్పీ వకుల్ జిందల్**




**గుంటూరు ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా గుంటూరు జిల్లా పోలీసులు సంకల్పం (సంకల్పం ) కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాం గ్రామంలోని చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో విద్యార్థులకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ మాట్లాడుతూ, డ్రగ్స్ సమస్య ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెద్ద సవాలుగా మారిందన్నారు. ముఖ్యంగా కాలేజీ వయస్సులోనే యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు మెట్రో నగరాలకే పరిమితమైన డ్రగ్స్ వినియోగం ఇప్పుడు గ్రామాల వరకు విస్తరించడం ప్రమాదకర పరిణామమని హెచ్చరించారు.డ్రగ్స్ వినియోగం వ్యక్తిని శారీరకంగా, మానసికంగా బలహీనపరచడంతో పాటు నేరాల వైపు నడిపిస్తుందని తెలిపారు. ఎన్ డి పి ఎస్ చట్టం కింద డ్రగ్స్ వినియోగం, రవాణా, సరఫరా వంటి చర్యలు తీవ్రమైన నేరాలుగా పరిగణించబడతాయని, ఈ కేసుల్లో బెయిల్ కూడా కష్టమవుతుందని స్పష్టం చేశారు. ఇలాంటి కేసుల్లో 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉండటంతో పాటు భవిష్యత్తులో ఉద్యోగాలు, విదేశీ అవకాశాలు కూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. గడిచిన ఆరు నెలల్లో గుంటూరు జిల్లాలో 60 డ్రగ్స్ కేసుల్లో 311 మందిని అరెస్ట్ చేసి, 100 కేజీలకు పైగా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. సరఫరాదారులతో పాటు వినియోగదారులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన నేరాల్లో పాల్గొన్న వారిపై హిస్టరీ షీట్లు తెరిచి నిఘా పెంచినట్లు తెలిపారు.డ్రగ్స్‌కు అలవాటు పడిన విద్యార్థులకు ముందుగా కౌన్సిలింగ్ నిర్వహించి, పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్ సమాచారం అందించేందుకు కళాశాలలో డ్రాప్ బాక్స్ ఏర్పాటు చేసి, సమాచారాన్ని గోప్యంగా ఉంచి చర్యలు తీసుకుంటామని చెప్పారు.బీ స్మార్ట్ , డోంట్ స్టార్ట్, అనే నినాదంతో ఇప్పటికే జిల్లాలో 200కి పైగా సంకల్పం కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఏఆర్) ఏ. హనుమంతు, వివిధ విభాగాల డీఎస్పీలు, సీఐలు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. చంద్రశేఖర్, యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీతాపురంలో వైభవంగా ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవాలు

**సమరసత సే ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలు**

**ఆధ్యాత్మిక చింతనతోనే లోక కళ్యాణం**

**సమరసత సేవ ఫౌండేషన్ ధర్మ ప్రచారకులు కరి చిన్న శ్రీనివాసరావు**





**ఎటపాక, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా, చింతూరు డివిజన్ పరిధిలోని ఎటపాక మండలం టీపీవీడు పంచాయతీ సీతాపురం గ్రామంలో మంగళవారం జగద్గురు ఆదిశంక రాచార్యుల జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఏసుపాక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శంకరాచార్యుల చిత్రపటానికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. వేడుకల్లో చింతూరు డివిజన్ ధర్మ ప్రచారకులు కరి చిన్న శ్రీనివాసరావు పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. సనాతన ధర్మ పరిరక్షణకు, అద్వైత సిద్ధాంత ప్రచారానికి ఆదిశంకరాచార్యులు చేసిన కృషి చిరస్మరణీయమని ఆయన కొనియాడారు. సమాజంలో సమరసత పెంపొందించడం ద్వారానే శాంతి నెలకొంటుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గాడిద ముక్కయ్య, కాంపాటి చిన్న వెంకన్న, మధు, ప్రతాప్, చలకంటి వెంకటేశ్వర్లు, ఎర్ర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## కూడేరు మండల కేంద్రంలో రేపు యువనేత వై.ప్రణయ్ రెడ్డి జన్మదిన వేడుకలు




**ఏప్రిల్ 21 కూడేరు ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం వైసీపీ నేత,యువతకు స్ఫూర్తి ప్రదాత,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు,రాయలసీమ యువజన విభాగం జోనల్ ప్రెసిడెంట్ వై.ప్రణయ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కూడేరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేపు ఉదయం 9:00 గంటలకు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగును.కావున కూడేరు మండల వ్యాప్తం గా ఉన్న వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్న కొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు విలేకరుల కు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్లా బుచ్చిబాబు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బీ ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం పల్లంకుర్రు లో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధానంగా భావిస్తూ కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి ) ప్రకారం ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయడానికి ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు.రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా, తమ పంటను నేరుగా ప్రభుత్వానికి విక్రయించుకునే విధంగా ఈ పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.ఇకపై రైతులు తమ ధాన్యాన్ని సరైన ధరకు, పారదర్శకంగా అమ్ముకునే అవకాశాన్ని ఈ కేంద్రం కల్పిస్తుందని, రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడటానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని తెలిపారు. రైతులు ఎటువంటి సందేహాలు లేకుండా, స్వేచ్ఛగా తమ పంటను ఈ కేంద్రాల ద్వారా విక్రయించవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి సుబ్బరాజు, నాగిడి నాగేశ్వరరావు, ఆకాశం శ్రీనివాస్ కంచు స్తంభం కృష్ణ, పి ఎస్ ఎన్ రాజు,కముజు రాంబాబు,బళ్ళ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## జనగణన రెండోవ విడత శిక్షణ





**దువ్వూరు, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి )** మండలంలో జనగణన ప్రక్రియకు సంబంధించిన రెండోవ విడత శిక్షణ కార్యక్రమం దువ్వూరు జడ్పీ హైస్కూల్ లో మంగళవారం మండల తహశీల్దార్ మరియు మరియు సెన్సస్ ఛార్జి ఆఫీసర్ సంజీవ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో రెండోవ విడతగా 49 మంది ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల కు ప్రత్యేకంగా శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. జనగణన నిర్వహణలో అనుసరించాల్సిన విధానాలు, డేటా సేకరణ పద్ధతులు, సాంకేతిక అంశాలపై వారికి అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మరియు మరియు సెన్సస్ ఛార్జి ఆఫీసర్ సంజీవ రెడ్డి మాట్లాడుతూ జనగణన ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు,ఈ శిక్షణ ఎంతో కీలకమని తెలిపారు. ప్రజల సహకారంతో గణన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బారెడ్డి, ఆర్ఐ జాన్సన్, ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిరోజు 'స్టాప్ వాష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహణ

**ప్రజల భద్రతే లక్ష్యంగా విస్తృత తనిఖీలు జిల్లా ఎస్పీ**




**నంద్యాల ఎప్రిల్ = 21 ప్రజాజ్యోతి** రోడ్డు ప్రమాదాలు నియంత్రించుటకు ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులలో స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహించడంతో పాటు వాహనాలు తనిఖీ చేయాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐ పి యస్ గారి ఆదేశాలమేరకు పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో ప్రైవేట్ వాహనాలు,ఆర్టీసి ట్రావెలింగ్ బస్సులలో ముఖ్యంగా రాత్రి పూట తిరిగే వాహనాలలో ప్రజల భద్రతను దృషిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు మరియు సరైన భద్రతా చర్యలు,జాగ్రత్తలు పాటించాలని బస్సులలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. రోడ్డుప్రమాదాల నివారణకు నంద్యాల పోలీసులు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు జిల్లా రాత్రిపూట తిరిగే వాహనాలను ఆపి "స్టాప్ - వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కడప నుండి నంద్యాల హైవే,కర్నూలు నుండి విజయవాడ వెళ్ళే వాహనాలు,నంద్యాల నుండి కర్నూలు ఎన్ ఎచ్ 44 హైవే,కర్నూలు నుండి బెంగుళూరు వైపు వెళ్ళే వాహనాలు మరియు జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలలో ఈ "స్టాప్- వాష్ అండ్ గో" కార్యాక్రమం నిర్వహించడం జరిగింది. అంతేకాక వాహనాలకు సంబంధించిన ద్రువపత్రాలు, డ్రైవర్ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలిస్తున్నారు. వాహనాలు నడిపే సమయంలో ప్రమాదాలు జరగకుండా జాగ్రతలు తీసుకోవాలని డ్రైవర్లకు గుర్తు చేస్తున్నారు. వాహనాలను అతి వేగంతో నడపకుండా, రాంగ్ రూట్ లో వెళ్ళకుండా, పరిమితికి మించి ప్రయాణీకులకు ఎక్కించుకునే డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా పోలీసులు తెలియజేశారు.

## విద్యార్థులకు డ్రగ్స్ తీసుకోవడం వల్ల అనర్థాల గురించి ఉమెన్ సేఫ్టీ మైన్స్ ప్రొటెక్షన్ అవగాహన సదస్సు

**(డ్రగ్స్ వద్దు జీవితం ముందు)**

**గొల్లప్రోలు ఎస్సై నౌడ్ రామకృష్ణ.**




**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) బోర శివారెడ్డి.** పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు చీస 216 రోడ్డు గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో గల ఆదర్శ ఇంజనీరింగ్ కాలేజీ నందు కాకినాడ జిల్లా సూపరెంటెంట్ ఆఫ్ పోలీస్ బిందు మాధవ్ ఆదేశాల మేరకు న్. డి . పి. స్ కు సంబంధించిన ఈగల్ టీం ఆధ్వర్యంలో గొల్లప్రోలు ఎస్సై నౌడ్ రామకృష్ణ పర్యవేక్షణలో విద్యార్థి, విద్యార్థులకు డ్రగ్స్ తీసుకోవడం వలన అనర్థాలు, ఆరోగ్యం, పై ప్రభావం మరియు డ్రగ్స్ సప్లై చేయడం వలన చట్టంలో ఉన్న శిక్షలు గురించి వాటి వలన భవిష్యత్తుపై మరియు కెరీర్ పై దుష్ప్రభావం గురించి అవగాహన కల్పించారు. అంతేకాకుండా గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ కాలేజీలో చిన్న వయసులోనే యువత డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఎస్సై నౌడ్ రామకృష్ణ తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసలు అయితే కుటుంబం భవిష్యత్తు నాశనమవుతాయి. సమాజంలో డ్రగ్స్ విక్రయించే వారి గురించి తెలిస్తే (100 లేదా 112) సమాచారం అందించాలి. అలాగే కాలేజీలో ఇవ్న్ టిసినింగ్, ఉమెన్స్ సేఫ్టీ, ఉమెన్ ప్రొటెక్షన్ మహిళల భద్రత కోసం (దిశా యాప్) ప్రతి ఒక్కరూ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలని మీకు ఎక్కడ ఇబ్బంది వచ్చినా ఏమైనా ఆపదలో ఉన్న (100 లేదా దిశ యాప్ నీ డౌన్లోడ్ చేసి లాగిన్ అయ్యి ఒక్కసారి ఫోన్ షేక్ చేస్తే రెండు నిమిషాల్లో మీ ముందు పోలీసులు ఉంటారని తెలియజేశారు. అలాగే సోషల్ మీడియా మోసాలపై, ర్యాగింగ్ , మహిళల భద్రత, చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద వ్యక్తులు , లేదా గంజాయి అమ్మకాలు గమనిస్తే పోలీసులకు తెలపాలని ఎస్సై నౌద్ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు ఎస్సై నౌడ్ రామకృష్ణ,ఆదర్శ కాలేజీ విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలేజీ రచనలు , యాజమాన్యం పాల్గొన్నారు.

## సూర్య పీఠం ట్రస్టుకు విశ్రాంత ఏఈ శిరిపురపు సాంబశివరావు రూ.1,00,100 విరాళం.

అన్నదానం కోసం ఫిక్స్ డిపాజిట్‌గా విరాళం అందజేత.



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్::**21 సూర్య పీఠం ట్రస్టు నిర్వహిస్తున్న అన్నదానం నిమిత్తం ఫిక్స్ డిపాజిట్ కు 1,00,100/రూ విరాళమిచ్చిన విశ్రాంత ఏ ఈ శిరిపురపు సాంబశివరావు. సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో సూర్య పీఠం ప్రాంగణంలో నిర్వహిస్తున్న అన్నదానమునకు ఫిక్స్ డిపాజిట్ నిమిత్తం గోకవరం వాస్తవ్యులు విశ్రాంత ఏ ఈ శిరిపురపు సాంబశివరావు 1,00,100/రూ ట్రస్టు ఫౌండర్ ట్రష్టి తోట సాయిబాబుకు అందించారు. ఈ సందర్భంగా తోట సాయిబాబు మాట్లాడుతూ సూర్య పీఠములో ప్రస్తుతం ఆదివారం అన్నసంతర్పణ నిర్వహిస్తున్నామని పీఠం పనులు పూర్తి అయ్యి భగవంతుని ప్రతిష్ట అనంతరం నిత్యాన్నదానం చేయబోవు ఆలోచనలో ఉన్నామని మా ఆలోచనను ఆమోదిస్తూ నిత్యాన్నదానం నిమిత్తం1,00,100/ రూ ఫిక్స్ డిపాజిట్ చేసిన సాంబశివరావుకి మా ట్రస్టు తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఠం స్థలదాత అక్షింతల రాజా ట్రస్టు సభ్యులు దోసపాటి సుబ్బారావు, పిల్లంగోరు పాపారావు, నంగినీడి రాంబాబు, దేవిశెట్టి చక్రరావు తదితరులు పాల్గొన్నారు.

## తామర ఆదర్శ పాఠశాలలో ఫేర్వెల్ డే పార్టీ ఘనంగా.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.**పాతపట్నం మండలం తామర ఆదర్శ పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ డే పార్టీ జరిగింది ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయురాలు జిమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహచరులు గా బి రవి కుమార్ ఆర్ కృష్ణారావు మాస్టర్లు మరియు పుష్పలత మేడం బాధ్యతలు చేపట్టారు ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు మంచిగా అందంగా ముస్తాబయి ఉపాధ్యాయులకు మనసులు కదిలించే విధంగా పాటలతో డ్యాన్సులతో ఆకట్టుకున్నారు తర్వాత ఉపాధ్యాయులకు తమ వంతు ప్రేమతో ఐదవ తరగతి విద్యార్థులు గిఫ్టులు అందింపజేశారు అనంతరం ఉపాధ్యాయులు పిల్లలకు మంచి చెడుల మధ్య వ్యత్యాసాలు మంచి మాటలు గురించి తెలియజేశారు విలువైన కాలాన్ని దుర్వినియోగ పరచకుండా ముందుకు తీసుకెళ్లారు అనంతరం భోజన కార్యక్రమాలు తర్వాత ఐదవ తరగతి పిల్లలకు సెండ్ ఆఫ్ చెప్పి కార్యక్రమాన్ని ముగించారు ఈ కార్యక్రమానికి పాఠశాల సిబ్బంది తోపాటు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జలమే జీవం - జల సంరక్షణే ధ్యేయం

**: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి**

**కరివేన చెరువు పంట కాలువ వద్ద " జలధార " కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా**



**నంద్యాల ( శ్రీశైలం )ఎప్రిల్ = 21 ప్రజాజ్యోతి** ఉపాధి హామీ కూలీలతో కలిసి పంట కాలువలో పూడికతీత, సాగునీటి కాలువలను శుభ్రం చేసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, భావితరాలకు నీటి ఎద్దడి లేకుండా చేయాలన్నదే జలధార ధ్యేయం అన్నారు చెరువుల పునరుద్ధరణతో వర్షపునీటిని వడిసిపట్టి రైతులకు అందిస్తాం అన్నారు కాలువలు, చెక్ డ్యామ్ లలో పూడికతీత, మరమ్మత్తులతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ దేయంఅన్నారు ఈ కార్యక్రమం టిడిపి నాయకులు తదితరులు పాల్గోన్నారు

## సిరివెళ్లలో జిల్లా పరిషత్ హై స్కూల్‌కు పూర్వ విద్యార్థులు బ్యాచ్ (1978-1979) నుంచి జిరాక్స్ యంత్రం అందజేత



**నంద్యాల (సిరివెళ్ల) ప్రజాజ్యోతి ఎప్రిల్ = 21** సిరివెళ్ల మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్‌కు చెందిన హెచ్.ఎం. ఎన్. గోవిందరాజ్, ఇన్చార్జి హెచ్.ఎం. జి జాఫర్ 21-04-2026న పూర్వ విద్యార్థులు అందజేసిన జిరాక్స్ యంత్రాన్ని స్వీకరించారు. 1978-1979 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు కలిసి పాఠశాల అభివృద్ధి దృష్ట్యా ఈ యంత్రాన్ని అందించడం విశేషం.ఈ సందర్భంగా హెచ్.ఎం. గోవిందరాజ్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందించిన ఈ జిరాక్స్ యంత్రం పాఠశాల పనితీరును మెరుగుపరచడంలో ఉపయోగపడుతుందని తెలిపారు.యంత్రాన్ని అందించిన కె. ఖాజా, కె. నజీర్, పి. రషీద్ ఖాన్, ఎన్. గురు స్వామి గార్లకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం. గోవిందరాజ్, ఇంచార్జి హెచ్.ఎం. జి జాఫర్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




# గొప్ప మనసు చాటిన మెగాస్టార్ చిరంజీవి

20 లక్షల వైద్య సహాయం అందించి మరోసారి తనగొప్ప మనసు చాటిన మెగాస్టార్ చిరంజీవి మెగాస్టార్ చిరంజీవి గొప్పతనం వెండి తెరపైనే కాదు నిజజీవితంలో కూడా ఎంతో ఉన్నతంగా నిలుస్తుందని మరోసారి నిరూపించారు. ఆయన దయ, సహాయస్ఫూర్తి ఆయనను రియల్ హీరోగా నిలబెడుతున్నాయి.గుండెకి సంబంధించిన అత్యవసర శస్త్రచికిత్స కోసం మేకప్ ఆర్టిస్ట్ శివనాథ్ (శివ) కు 10.5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు మెగాస్టార్. అంతేకాకుండా అపోలో ఆసుపత్రిలో వ్యక్తిగతంగా వెళ్లి ఆయన ఆరోగ్యం గురించి తెలుసుకుని, పూర్తి చికిత్స అందేలా చూసుకున్నారు.అదే సమయంలో తన మాజీ మేనేజర్ కె.వి. నరసయ్య కుటుంబానికి కూడా అండగా నిలిచారు మెగాస్టార్. నరసయ్య భార్యకు అవసరమైన బైపాస్ శస్త్రచికిత్స కోసం 9.5 లక్షల రూపాయలు అందించి, ఆ కుటుంబానికి అత్యవసర సమయంలో జీవనాధారంగా నిలిచారు.మొదట సినీ సంఘాల సభ్యులు సహాయం కోసం మెగాస్టార్‌ను సంప్రదించగా, ఆయన వెంటనే పూర్తి బాధ్యత తీసుకుంటూ, అన్నీ తానే చూసుకుంటానని చెప్పారు. ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, వైద్య బిల్లులపై రాయితీని ఇప్పించడానికి చిరంజీవి స్వయంగా ఆసుపత్రి అధికారులతో మాట్లాడారు. ఫైనల్ బిల్లును కూడా స్వయంగా చెల్లించారు మెగాస్టార్.ఒక వారం వ్యవధిలోనే మొత్తం 20 లక్షల రూపాయలను వైద్య సహాయంగా అందించిన చిరంజీవి, ఎందుకు కోట్లాది అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారో మరోసారి నిరూపించారు.ఇటీవల గద్దర్ అవార్డ్స్‌లో ఎన్టీఆర్ జాతీయ పురస్కారంతో పొందిన ?10 లక్షలను పలు స్వచ్ఛంద సంస్థలకు విరాళంగా అందజేశారు మెగాస్టార్. మరో 5 లక్షలను తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్‌కు విరాళంగా అందించారు. సమాజానికి తిరిగి ఇవ్వాలనే తన నిబద్ధతను ఆయన నిరంతరం కొనసాగిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి బిగ్ స్క్రీన్ పైనే కాదు, నిజజీవితంలో దయ, దానం, ఉదారతలో కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు చిరంజీవి.

# మిహికా బజాజ్ ఎంట్రీపై క్లారిటీ..
# రానా భార్య వెండితెరపై మెరవనుందా



టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి భార్యగా మిహికా బజాజ్ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇంటీరియర్ డిజైనర్‌గా, బిజినెస్ వుమన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మిహికా, సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉంటూ భారీ ఫాలోయింగ్‌ను సంపాదించింది. సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొంటూ అందరి ప్రశంసలు అందుకుంటుంది. అయితే ఇటీవల మిహికా బజాజ్ సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వబోతుందన్న వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఓటీటీ షోల్లో పాల్గొనడం, సెలబ్రిటీలతో రెగ్యులర్‌గా కనిపించడం, వివిధ ఈవెంట్స్‌లో హాజరవ్వడం వంటి కారణాలతో ఈ రూమర్స్ మరింత ఊపందుకున్నాయి. ఇటీవల ఓ ఆర్ట్ కార్యక్రమంలో పాల్గొన్న మిహికా బజాజ్ ఈ విషయంపై స్పష్టత ఇచ్చింది. మీడియాతో మాట్లాడిన ఆమె, "నేను సినిమాల్లోకి రాను. సినిమాలపై, నటీనటులపై నాకు చాలా గౌరవం ఉంది. కానీ నటన అనేది ప్రత్యేకమైన ప్రతిభ. అది తెలిసిన వాళ్లు మాత్రమే చేయాలి" అని తెలిపింది. ఒకవేళ సినిమా రంగంలో పని చేసే అవకాశం వస్తే, నేను కెమెరా ముందు కాకుండా వెనుక పనిచేయడానికే ఇష్టపడతాను. డిజైనింగ్ రంగంలో నా ట్యాలెంట్‌ను చూపిస్తాను అంటూ తన అభిప్రాయాన్ని వెల్లడించింది.మిహికా వ్యాఖ్యలతో ఆమె సినిమాల్లో హీరోయిన్‌గా కనిపించే అవకాశం లేదని క్లారిటీ వచ్చింది. అయితే భవిష్యత్తులో ఆర్ట్ డిపార్ట్మెంట్ లేదా ప్రొడక్షన్ వంటి విభాగాల్లో పనిచేసే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రూమర్స్‌కు చెక్ పెట్టిన మిహికా బజాజ్, తన దృష్టి పూర్తిగా తన కెరీర్ మరియు వ్యాపారాలపైనే ఉందని స్పష్టం చేసింది. ఇక రానా విషయానికి వస్తే ప్రస్తుతం హీరోగా, సపోర్టింగ్ క్యారెక్టర్స్‌లో మెరుస్తున్నాడు. ఈ మధ్య రానా నుండి ఆశిందగ్గ సినిమాలు రాలేదు. మంచి హిట్ కోసం భళ్లాలదేవుడు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడు.

# 'ప్యారడైజ్' కోసం రెండేళ్లు అంకితం.. కాయదు లోహర్ రిస్క్ సక్సెస్ అవుతుందా?

తెలుగు సినీ పరిశ్రమలో ఒకే సినిమాకు ఏళ్ల తరబడి సమయం కేటాయించడం అరుదైన విషయం. గతంలో "బాహుబలి" వంటి భారీ ప్రాజెక్ట్ కోసం అనుష్క శెట్టి తన కెరీర్‌లో ఐదు సంవత్సరాలను కేటాయించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే తరహాలో యువ నటి కాయదు లోహర్ కూడా సాహసోపేత నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న "ప్యారడైజ్" సినిమా కోసం కాయదు లోహర్ దాదాపు రెండేళ్లుగా మరే ఇతర ప్రాజెక్ట్‌కి కమిట్ కాకుండా పూర్తిగా ఈ ఒక్క సినిమాపైనే దృష్టి పెట్టింది. ఎదుగుతున్న హీరోయిన్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పెద్ద రిస్క్‌గా సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల కాయదు లోహర్ నటించిన కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. అలాంటి సమయంలో కొత్త అవకాశాలను పక్కన పెట్టి ఒక్క ప్రాజెక్ట్‌పైనే ఆధారపడటం ఆమె కెరీర్‌కు సవాల్‌గా మారవచ్చని విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ "ప్యారడైజ్" ఆశించిన స్థాయిలో హిట్ కాకపోతే, దాని ప్రభావం ఆమె భవిష్యత్తుపై పడే అవకాశముంది. అయితే ఈ సినిమాలో కాయదు పాత్ర కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, నటనకు మంచి స్కోప్ ఉన్నట్టుగా తెలుస్తోంది. భావోద్వేగపూరిత సన్నివేశాల్లో తన ప్రతిభను చూపించే మంచి ఛాన్స్ ఆమెకు దక్కిందని సమాచారం. ఇదే కారణంగా ఆమె ఈ ప్రాజెక్ట్‌కి అంత సమయం కేటాయించినట్లు తెలుస్తోంది. నాని వంటి ప్రతిభావంతుడితో స్క్రీన్ షేర్ చేసుకోవడం కూడా కాయదు కెరీర్‌కు ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా సక్సెస్ అయితే, కాయదు లోహర్‌కు పెద్ద బ్రేక్ వచ్చే అవకాశం ఉంది. మరోవైపు పరిశ్రమలో వరుస సినిమాలు చేయడం కూడా నటీమణుల కెరీర్‌కు ముఖ్యమే. ఒకే ప్రాజెక్ట్‌పై ఎక్కువ కాలం ఆధారపడితే ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. గతంలో "సైజ్ జీరో" కోసం అనుష్క తీసుకున్న రిస్క్ తర్వాత ఆమె కొంతకాలం గ్యాప్ తీసుకోవాల్సి వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాయదు లోహర్ తీసుకున్న ఈ నిర్ణయం సక్సెస్ అవుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. "ప్యారడైజ్" విడుదల తర్వాత ఆమె టాలీవుడ్‌లో టాప్ లీగ్‌లో చేరుతుందా అనే ప్రశ్నకు సమాధానం దొరకనుంది.





# దుర్గమ్మ సేవలో రంభ..
# రీ ఎంట్రీపై ఆసక్తికర కామెంట్స్

టాలీవుడ్ సీనియర్ హీరోయిన్ రంభ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పట్లో తన అందచందాలతో స్టార్ హీరోయిన్‌గా మెప్పించింది. తెలుగులో స్టార్ హీరోల సరసన నటించింది. సర్గం అనే మలయాళ చిత్రంతో 1991లో హీరోయిన్‌గా పరిచయమైంది. ఆ తర్వాత వెంటనే తెలుగులో ఆ ఒక్కటి అడక్కు చిత్రంతో ఎంట్రీ ఇచ్చింది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, ఇంగ్లిష్, బెంగాలీ, బోజ్‌పురి ఏకంగా ఎనిమిది భాషల్లో 100కుపైగా చిత్రాల్లో నటించారు. ఇదిలా ఉంచితే తాజాగా రంభ విజయవాడ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి ప్రతి ఏడాది వస్తానని తెలిపారు. నేను విజయవాడలోనే పుట్టాను.. మా ఫ్యామిలీ అంతా ఇక్కడే ఉంటారని హీరోయిన్ రంభ తెలిపింది. చిన్నప్పటి దుర్గమ్మ గుడికి వస్తున్నానని వెల్లడించింది. సినిమాల్లో రీ ఎంట్రీ ఇస్తారా అన్న ప్రశ్నకు రంభ స్పందించింది. ఇప్పుడైతే ఎలాంటి సినిమాలను ఒప్పుకోలేదని వెల్లడించింది. కొన్ని కథలు విన్నానని.. నాకు సరిపోయే రోల్స్ రాలేదని రంభ చెప్పింది. ఆ కథల్లో ఏవీ తనకు నచ్చలేదని పేర్కొంది. కాగా.. హీరోయిన్‌గా రాణిస్తున్న సమయంలోనే ఇంద్రకుమార్ అనే లండన్‌కు చెందిన వ్యాపారవేత్తను పెళ్లి చేసుకుంది. వీరిద్దరి పెళ్లి 2010లో జరిగింది. రంభకు ముగ్గురు పిల్లలు ఉన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,